RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 25 జనవరి 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:198

# నాంపల్లిలో ఫర్నిచర్ షాపులో అగ్నిప్రమాదం

### ఆ భవనంలో తల్లి, ఇద్దరు పిల్లలు ?



హైదరాబాద్ జనవరి 24 : హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఓ ఫర్నిచర్ షాపులో అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల కలిగిన భవనంలోని బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ షాపులో మంటలో చెలరేగాయి. స్థానికుల సమాచార మేరకు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. మంటల్లో తల్లి, ఇద్దరు పిల్లలు చిక్కుకున్నట్టు సమాచారం. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతుండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదం జరిగిన భవనంలోకి రోబోను పంపి అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఆ భవనంలో తల్లి, ఇద్దరు పిల్లలు ఉన్నట్టు సమాచారం. పోలీసులు, హైడ్రా, విపత్తు, జిహెచ్ఎంసి సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. భవనం చుట్టూ పొగ అలుముకోవడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

## రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షించిన మేయర్

నాంపల్లిలోని బచాస్ ఫర్నిచర్ క్యసిల్లో ఫర్నిచర్ షాపులో అగ్నిప్రమాదం జరిగిన నేపథ్యంలోమేయర్ ఘటన స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ పర్యవేక్షించారు.అధికారులను అడిగి ఘటన వివరాలు తెలుసుకన్నారు



# అందరి బాగోతాలను బయటపెడతాం




**ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో అక్రమాల గుర్తింపు**

**త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్**

**ధరణి పోర్టల్ లొసుగుల వల్లే రిజి(స్టేషన్‌లలో అక్రమాలు**

**9 జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు**

**ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ :- ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజి(స్టేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు.ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎం? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35లక్షలు లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. నేడు ఖమ్మం జిల్లాలో శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌ల అందజే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో న లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ రిజి(స్టేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ ,ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డిఐజీ ఎమ్. సుభాషిని, సిఎమ్ఆర్‌వో మకరంద్, ఎసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , ంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కేటీఆర్ వి మతిలేని మాటలు- ఆయన స్థాయికి నేను చాలు- మీడియా చిట్ చాట్‌లో పొంగులేటి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి పైన కేటీఆర్ మాట్లాడుతున్న భాష సరిగా లేదని మతి లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు వ్యక్తిగతంగా తాను రిఫరెండంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు కేటీఆర్ రిఫరెండం అన్నారు. మళ్లీ ఇప్పుడు రిఫరెండం అంటున్నారు. ఇంతకు ముందు జరిగిందే ఈ ఎన్నికల్లో జరుగుతుంది.ఆనాడు సోయి లేకుండా ఇష్టం వచ్చినట్లు జిల్లాలను ఏర్పాటు చేసి ఇప్పుడు అగ్నిగుండం చేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాక్ష్మయ పద్దతిలో ప్రజామోదంతో జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తామన్నారు. బట్టకాల్చి మీద వేయడమే ప్రతిపక్ష పార్టీ పని అన్నట్లుగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. మా రెండేళ్ల పాలనలో ఏ తప్పు జరిగిందని మాట్లాడుతున్నారు. వారి పాలనలో అక్రమాలు జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయని భ్రమపడుతున్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వారి వ్యవహార శైలిఉంది. అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు.

**టెండర్ డాక్యుమెంట్లు వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లేదు: భట్టి**

వార్తా 2 లో




# ఫర్నీచర్ మాల్‌లో అగ్నిప్రమాదంపై మంత్రి పొంగులేటి ది(గ్భాంతి

### సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సూచన

### ఘటనపై పూర్తిస్థాయి నివేదికకు ఆదేశం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



File Photo

హైదరాబాద్ :- నాంపల్లి స్టేషన్ రోడ్ ఫర్నిచర్ మాల్‌లో శనివారం జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ది(గ్భాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడిఅగ్ని ప్రమాదానికి గల కారణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంటలు వ్యాపించకుండా పక్క భవనాలు ఖాళీ చేయాలని ఆదేశించారు. పోలీస్, ఫైర్ అధికారుల సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేయాలన్న మంత్రి పొంగులేటి అదనపు ఫైర్ ఇంజిన్స్‌తో మంటలు అదుపులోకి తీసుకురావాలని ఆదేశించారు. అంతేగాక ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ తో మాట్లాడి ఘటనా స్థలానికి వెళ్లాలని ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బాధితులను వెంటనే ఆదుకోవాలని అధికారులకు సూచించారు.

ప్రజాబలం

25 జనవరి 2026 ఆదివారం

# ఇండియా ఆపరేషన్ సముద్ర

చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది.అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అతి త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టుతో సముద్రపు లోపల ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగం చేపట్టనుంది.. రెండేళ్ల క్రితమే సముద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో అనౌన్స్ చేసింది.. అందుకోసం ప్రత్యేక సబ్ మెరైన్ ను రూపొందించింది. సముద్రయాన్ మిషన్ అనే ప్రయోగం ద్వారా మహా సముద్రాల అన్వేషణలో భాగంగా సముద్రాల లోపల ఉన్న ఖనిజ సంపదను అన్వేషించడానికి భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకు వేసి మహా సముద్రాలలో ఉన్న ఖనిజ సంపదను కనుగొనేందుకు మత్స్య 6000 అనే సబ్ మెర్సిబుల్ మిషన్ ద్వారా చెన్నై తీరంలోని 5 వేల మీటర్ల లోతులో ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత మరింత లోతులో పరిశోధనలు చేపట్టనుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నై ఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు.డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు. సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ప్రయోగం విజయవంతం అయితే 2026 లేదా 2027 చివరిలో మానవ సహిత సముద్రయాన్ ప్రాజెక్ట్ ను ఇస్రో జరుపనుంది. 28 టన్నులు బరువు కలిగిన మత్స్య 6000 అనే సబ్ మెరైన్ మిషన్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ను జాతీయ మహా సముద్ర సాంకేతిక సంస్థ ద్వారా ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ పర్యవేక్షణలో సముద్రయాన్ మిషన్ ను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మానవ సహిత గా ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేసి ఇందులో ప్రయాణించనున్నారు.అంతరిక్షంలో పరిశోధనలు చేపట్టే శాస్త్రవేత్తలను ఆస్ట్రోనాట్స్ గా పిలుస్తారు. సముద్రం లోపల పరిశోధనలు చేసే వాళ్లను ఆక్వానాట్స్ గా పిలుస్తారు. ఫ్రాన్స్ సహకారంతో భారత్ సముద్రయాన్ ప్రయోగాన్ని చేపడుతుంది. ఇందులో ముగ్గురు శాస్త్రవేత్తలు సబ్ మెరైన్ లో వెళ్లి పరిశోధన చేస్తారు. అందులో ఇద్దరు భారత కు చెందిన శాస్త్రవేత్తలు ఇప్పటికే పరిశోధనలు మొదలుపెట్టారు. వారిలో జితేంద్ర పాల్ సింగ్, రాజు రమేష్ లు ఇప్పటివరకు 5000 మీటర్ల లోతు వరకు డైవ్ చేసిన భారత్ రికార్డుగా ఈ ప్రయోగం ద్వారా సాధించారు. ఈ సబ్మెర్సిబుల్ 12 గంటల పాటు పనిచేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు కూడా సముద్రంలో ఉండే సామర్థ్యం కలిగి ఉంది. ప్రయోగం ద్వారా సముద్రంలో ఉన్న ఖనిజాలు, ఖనిజ సంపద, మినరల్స్, కోరల్స్ వంటి ఖనిజాలతో పాటుగా సముద్రంలో ఉన్న ఇసుకలో కూడా ఏతరహా ఖనిజాలు ఉన్నాయి.. వాటి ఉపయోగాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు.ఈ తరహా ప్రయోగాలను ఇప్పటివరకు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనా లాంటి దేశాలు మాత్రమే చేశాయి.. ఇప్పుడు ఇస్రో కూడా ఈ దేశాల సరసన చేరనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగానికి సంబంధించిన పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఇస్రో ఒకవైపు గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు సిద్ధమవుతూనే సముద్రం లోపల శాస్త్రవేత్తల ద్వారా అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగ ప్రక్రియను పూర్తిచేసే దశలో ఉండటం గర్వకారణమని పలువురు పేర్కొంటున్నారు.ఫలితంగా భారత ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంలా కాకుండా.. అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందుతుంది. ఉపాధి కోసం మన దేశ యువత విదేశాలకు వెళ్లకుండా.. ఇక్కడే పనిచేసే పరిస్థితి ఏర్పడుతుంది.

# మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి. బస్‌స్టాండ్ ప్రారంభం.

**భక్తులు, ప్రజలకు శాశ్వత రవాణా సౌకర్యాలే లక్ష్యం : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. మేడారం జాతర--2026కు చారిత్రాత్మక రవాణా మౌలిక వసతులు.**



**ప్రజాబలం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 24 :** మహాజాతర--2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రకటిస్తూ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్.టి.సి. బస్?స్టాండ్?ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మేడారం జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4,000

ఆర్.టి. సి. బస్సులను ప్రణాళికబద్ధంగా నడుపుతున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు కూడా వెంటనే పెంచే విధంగా శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏర్పాట్ల కోసం రవాణా శాఖ తరపున వందలాది మంది అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి, జాతర ప్రయాణ సేవలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు.

జాతర ప్రయాణ సేవలు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ కాలవ్యవధిలో ప్రయాణికులకు రవాణా సేవలతో పాటు భద్రత, ఆరోగ్య సహాయం వంటి అంశాల్లో కూడా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సహా ఆర్టీసీ ఉన్నతాధికారులు జాతర విజయవంతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

భక్తులు తమ ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా పూర్తి చేసుకోవాలంటే తప్పనిసరిగా ఇజ బస్సులనే వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్వంత వాహనాలతో వస్తే దూరంగా పార్కింగ్?, ఎక్కువ నడక వంటి ఇబ్బందులు తప్పవని, ఇజ బస్సులు గద్దెలకు సమీపంలోనే దించుతాయని తెలిపారు. ఆర్టీసీ ప్రయాణం భద్రతాపరంగా మరింత నమ్మదగినదని అన్నారు.

జాతర సమయంలో చిన్న పిల్లలు తప్పిపోయే ఘటనలను నివారించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రులు కోరారు. ఈ విధానం ద్వారా తప్పిపోయిన పిల్లలను వేగంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, 2024లోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతరకు రవాణా మౌలిక వసతులు కల్పించాలనే దూరదృష్టితో ముందడుగు వేశారని గుర్తు చేశారు. ప్రతి జాతర సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక పరిష్కారంగా శాశ్వత ఆర్.టి.సి. బస్?స్టాండ్?ను ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రతి ఏడాది జాతర సందర్భంగా అధిక సంఖ్యలో ఇజ బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా, ఈసారి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా మేడారానికి వచ్చి రవాణా ఏర్పాట్లను పరిశీలించారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు, ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

ములుగు జిల్లాలో సంవత్సరాల తరబడి బస్ డిపో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వెంటనే స్పందించి దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో శాశ్వత బస్?డిపో ను మంజూరు చేసినందుకు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బస్? డిపో అంశంపై మంత్రి సీతక్క వివరిస్తూ, రూ.7 కోట్ల వ్యయంతో ఏటూరునాగారంలో RTC ‹dt డిపోను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏటూరునాగారంలో డిపో ఏర్పాటు చేస్తే అటవీ ప్రాంతాలు, భద్రాచలం, మంగపేట, వాజేడు, వెంకటాపురం వంటి ప్రాంతాలన్నీ సమగ్రంగా కవర్ అవుతాయని స్పష్టం చేశారు. అందుకే ఏటూరునాగారమే అనుకూల ప్రాంతమని సూచించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అలాగే మంగపేట, ములుగు తదితర మండలాల్లో మినీ బస్‌స్టేషన్లను కూడా మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. రాబోయే రోజుల్లో బీసీ సంక్షేమ శాఖ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా మేడారం అభివృద్ధి మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న నిర్మాణాలు, షెడ్లు, క్యూ లైన్ల రూపకల్పన పూర్తిగా మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. జాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను ప్రస్తుతం వినియోగంలోకి తీసుకువస్తున్నామని, అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని తిరిగి అమర్చుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.

గద్దెల ప్రాంగణాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే దిశగా మాస్టర్ ప్లాన్ రూపొందించామని, జాతర అనంతరం అవసరమైతే కొన్ని షెడ్లను తొలగించి మరింత అనుకూలమైన ప్రాంతాల్లో తిరిగి ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకోసం షెడ్ల నిర్మాణాన్ని బోల్టు, నట్లు ఉపయోగించే విధంగా రూపొందించామని, తద్వారా భవిష్యత్తులో సులభంగా మార్పులు చేసుకునే వీలుంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ, ఏటూరు నాగారం ప్రాంతంలో RTC డిపో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడి నుంచి భద్రాచలం సహా ఇతర ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు పరిమితంగా ఉండేవని, RTC డిపో ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు, భక్తులకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. అలాగే మేడారం ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఇజ సంస్థ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం రాష్ట్రంలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొంటూ, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలకు, గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు పెరగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ED-O. మునిషేకర్ ఎడ్ ఖతీఎతీ, సోలోమన్ ED ENGG వెంకన్న CTM(M&C), శ్రీధర్ Rm Wl. విజయభనువు DY RM WL బానుకిరన్, బృందం తదితరులు పాల్గొన్నారు.




# టెండర్ డాక్యుమెంట్లు వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లేదు: భట్టి

**పెట్టుబడులు, కట్టుకథలు, పిట్టకథల విష పలుకులతో తప్పుడు ప్రచారానికి రాధాకృష్ణ తెరలేపారు**

**డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క**




హైదరాబాద్ జనవరి 24 : సింగరేణిపై కొన్ని రోజులుగా కొన్ని కట్టుకథలు, రాతలు వచ్చాయని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. పెట్టుబడులు, కట్టుకథలు, పిట్టకథల విష పలుకులతో తప్పుడు ప్రచారానికి రాధాకృష్ణ తెరలేపారని అన్నారు. ఈ సందర్భంగా ప్రజా భవన్ లో భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రకరకాలుగా అపోహలు ప్రచారం చేశారని, రాష్ట్ర ప్రభుత్వంపై కావాలని తప్పుడు కథనాలు రాస్తున్నారని విమర్శించారు. ఏ రాబంధులు, ఏ గద్దలు, ఏ దోపిడీ దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలు వస్తున్నట్టు కనిపిస్తోందని తెలియజేశారు. ఏ నినాదం వెనక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో? అని..తొలిపలుకుల రాతల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో? అని సందేహం వ్యక్తం చేశారు.అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతున్నారని, సింగరేణి కథనంపై రెండు అంశాలు లేవనెత్తారని మండిపడ్డారు. అందరికీ వాస్తవాలు తెలియజేసేందుకు డాక్యుమెంట్లు కూడా ఇస్తామని అన్నారు. బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ రాయడం మంచిదేనని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విచారణ చేస్తామనడం కూడా మంచిదేనని భట్టి పేర్కొన్నారు. అందరి నిర్ణయాలను తాము స్వాగతిస్తున్నామని, 2018 లోనే టెండర్ డాక్యుమెంట్ కోల్ ఇండియా తయారు చేసి పంపించిందని అన్నారు. సైట్ విజిట్ తప్పనిసరి అని కోల్ ఇండియానే పెట్టిందని, నిజానిజాలు బయటకు రావాలని.. వాస్తవాలు ప్రజలకు తెలియాలని చెప్పారు. పత్రికలు, నాయకులే కాదు.. సోషల్ మీడియాలో కూడా ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని, టెండర్ డాక్యుమెంట్లు వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లేదని అన్నారు. గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచిందని, అడ్డగోలు ప్రచారం చేసేవారి అసలు రూపం బయటపడాలని అన్నారు. సైట్ విజిట్ సర్టిఫికేట్ తప్పనిసరి అని ఎన్ఎమ్ డిసి కూడా చెప్పిందని, రైల్వే శాఖలో కూడా టెండర్ వేసే కంపెనీ సైట్ విజిట్ తప్పనిసరి అని నిబంధన ఉందని తెలిపారు. హిందూస్థాన్ కాపర్స్ సంస్థలో కూడా సైట్ విజిట్ రూల్ ఉందని, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీస్ లిమిటెడ్ లోనూ సైట్ విజిట్ నిబంధన ఉందని అన్నారు. గుజరాత్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ టెండర్లలోనూ ఆ రూల్ ఉందని, సెంట్రల్ మైనింగ్, డిజైనింగ్ అండ్ ప్లానింగ్ అనే సంస్థ సైట్ విజిట్ అనే నిబంధన పెట్టిందని అన్నారు. రాధాకృష్ణా ఎవరి ప్రయోజనాల కోసం.. ఎవరి కళ్లలో ఆనందం చూడాలని రాశారో? అని ప్రశ్నించారు. రాధాకృష్ణ తన ఆనందం తాను వెతుక్కున్నారని చురకలంటించారు.దేశంలోని చాలా కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలు సైట్ విజిట్ అనే నింబంధన పెట్టాయని, సైనిక్ స్కూల్, దీన్ దయాళ్ పోర్టు టెండర్ లో కూడా ఇలాంటి నిబంధనలే ఉన్నాయని అన్నారు. అసలు.. సృజన్ రెడ్డి ఎవరు? అని సైట్ విజిట్ పెడితే.. సృజన్ రెడ్డికి ఎలా ఇస్తారు? అని ప్రశ్నించారు. సోదా కంపెనీ ఎండి దీప్తి రెడ్డి.. ఆమె కందాల ఉపేందర్ రెడ్డి కూతురు అని.. కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడే సృజన్ రెడ్డి అన్నారు. ఆర్ జి ఒసి-2 సి5 కంపెనీకి ఇచ్చారని, బిఆర్ఎస్ హయాంలో హర్ష కంపెనీ ఎవరిదో అందరికీ తెలుసు అని అన్నారు. కందాల ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ లో గెలిచినా.. బిఆర్ఎస్ తీసుకుని పోయిందని ఎద్దేవా చేవారు. తాను ఆస్తులు సంపాదించుకోవడానికి రాలేదని, రాధాకృష్ణ మీరు తప్పుడు రాతలు రాశారని అన్నారు. తన వ్యక్తిత్వాన్ని ఒక్క రోజులో ఒక్క కలంతో రాస్తానంటే ఊరుకోమని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

# భరోసా కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/నేషనల్ గర్ల్ చైల్డ్ డే ను పురస్కరించుకొని జిల్లా భరోసా కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాల,బోధి పాఠశాలల నుండి వచ్చిన బాలికలకు వారి హక్కులు,రక్షణ, విద్య,ఆరోగ్యం మరియు సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించడం జరిగింది,ఈ సందర్భంగా భరోసా కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న వివిధ రకాల హింసను నివారించేందుకు సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాలికలకు చట్టపరమైన రక్షణ మానసిక సహాయం మరియు న్యాయ సహాయం అందించడంలో జిల్లా భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు,కార్యక్రమంలో భాగంగా బాలికల కోసం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది,బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా భరోసా డి.సి.ఆర్.బి ఎస్ ఐ కావేరి, భరోసా కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత డాక్టర్ పై వేధింపులు సహించందళిత ఉద్యోగ-ప్రజ హక్కుల పరిరక్షణ సంగం డిమాండ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/పట్టణంలో నడుపుతున్న వివిధ ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న వైద్యులు అర్హతలు లేకున్నా సంబంధిత విభాగాలలో వైద్యం చేస్తున్నారనే ఆరోపణలపై డాక్టర్ ఆనంద్ (యూరాలజీ) తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా తన విధినిర్వహణలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ప్రజల ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులపై చర్యలకు సిఫారసు చేసినందున కక్షతో డాక్టర్ ఆనంద్ పై సన్ రైస్ ఆసుపత్రి డైరెక్టర్ పి స్వామి గౌడ్, వెల్నెస్ ఆసుపత్రి డైరెక్టర్ లాలాగౌడ్ మరియు పద్మావతి ఆసుపత్రి వైద్యుడు ఉమామహేశ్వర్లు కుట్రలు పన్నుతూ నేరుగా మరియు ఇతరుల పేర్లతో డాక్టర్ ఆనంద్ పై నిరాధార ఆరోపణలు చేస్తూ వివిధ పిటిషన్లు వేసి కోర్టుల చుట్టూ తిప్పుతూ పోలీసులతో బెదిరింపులు చేయిస్తూ ఆయన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని దళిత ఉద్యోగ ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక మరియు జేఏసీ బృందం తో కలిసి సంగారెడ్డి డిఎం హెచ్ఓ కార్యాలయంలో ఎఓ ను కలిసి తెలంగాణ వైస్ చైర్మన్ పోలీస్ రాంచందర్ పిర్యాదు చేశారు,ఇదంతా డాక్టర్ ఆనంద్ కేవలం దళితుడైనందున ఆపై యూరాలజీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదగడం, జిల్లా నుండి అరుదైన రీతిలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికవ్వడం ప్రజల పక్షపాతిగా ప్రజలకు సరైన వైద్యం అందాలనే తపన ఉన్న వైద్యుడు అయినందున మాత్రమే ఆయనపై కుట్రలు పన్నుతూ వీరంతా కలిసి తనను ఒక్కడినే చేసి వేధిస్తున్నారు, పైగా సన్రైజ్, వెల్నెస్, మరియు పద్మావతి ఆసుపత్రుల డైరెక్టర్లు అర్హత లేకున్నా వారి ఆస్పత్రులలో చికిత్స చేస్తున్నారు,ఆసుపత్రులు కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారు, అవసరం లేకున్నా ఆరోగ్యశ్రీ పథకాన్ని వాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కావున తక్షణమే పై మూడు ఆసుపత్రుల యజమానులపై ఆసుపత్రి నిర్మాణం పై ఆరోగ్య శ్రీ పథకం దుర్వినియోగంపై విచారణ చేపట్టి ఆయా ఆసుపత్రులను సీజ్ చేయగలరని డిమాండ్ చేస్తున్నాము,అలాగే డాక్టర్ స్వామి గౌడ్, లాలాగౌడ్ , మరియు ఉమామహేశ్వర లపై అలాగే ఆరోగ్య శ్రీ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న డాక్టర్ వికాస్ పై విచారణ చేపట్టి వీరి వైద్య చికిత్స లైసెన్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒకవేళ విచారణ చర్యలు నిరాకరించిన యెడల ఉద్యోగ సంఘాలు దళిత బహుజన ప్రజా సంఘాలను జాగృతం చేసి సంగారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు,ఈకార్యక్రమంలో దళిత ఉద్యోగ ప్రజా పరిరక్షణ వేదిక - జేఏసీ నాయకులు సంగమేశ్వర్, లీగల్ సలహాదారులు బీబీపేట రాజు,జేఏసీ సంఘం సభ్యులు నర్సింలు,రాజు,మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో మౌలిక వసతుల సమస్యలపై డిప్యూటీ మేయర్ తనిఖీ...



హైదరాబాద్, జనవరి 24: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య లోపాలు, వీధి దీపాల అప్రయోజనకర స్థితి, రోడ్ల దయనీయ పరిస్థితి తదితర మౌలిక వసతుల సమస్యలపై శనివారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలన నిర్వహించారు. ఈ తనిఖీలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓయూ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) శ్రీ జగన్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ అప్పలనాయుడు డిప్యూటీ మేయర్‌కు వివరణ ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు సరైన పారిశుద్ధ్య వసతులు లేకపోవడం, పనిచేయని వీధి దీపాల కారణంగా రాత్రి వేళ భద్రతా సమస్యలు తలెత్తడం, అలాగే చుట్టుపక్కల రోడ్ల దుస్థితి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలపై స్పందించిన డిప్యూటీ మేయర్ జిహెచ్ఎంసి అధికారులు మరియు ఉస్మానియా యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి, ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో అవసరమైన పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల మరమ్మతులు, రోడ్ల అభివృద్ధి వంటి పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు.

# గ్రామీణ ఉపాధి పథకం నిర్వీర్యానికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో 'ఎంజీఎన్‌రేగా బచావో సంగ్రామ్ యాత్ర'ను ప్రారంభించిన కాంగ్రెస్




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, జనవరి 24: కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వము మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌రేగా)ను నిర్వీర్యం చేస్తోందన్న ఆరోపణలపై నిరసనగా, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) శనివారం మూడు రోజుల పాటు సాగే 'ఎంజీఎన్?రేగా బచావో సంగ్రామ్ యాత్ర'ను ప్రారంభించింది.

ఈ యాత్ర చార్మినార్ నుంచి పురానాపుల్ వరకు సాగగా, అదే రోజున యాకుత్?పురాలోని సింగరేణి కాలనీ నుంచి సంతోష్?నగర్ ఎక్స్?రోడ్స్ వరకు మరో దశలో పాదయాత్ర నిర్వహించారు.

ఈ ప్రచారం, ఉపాధి హక్కును కాపాడేందుకు మరియు ఎంజీఎన్?రేగా యొక్క మూల ఆత్మను దెబ్బతీసే మార్పులను ప్రతిఘటించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి శ్రీ సచిన్ సావంత్, మాజీ పీసీసీ అధ్యక్షుడు మరియు మాజీ ఎంపీ శ్రీ వి. హనుమంతరావు పాల్గొని, స్థానిక ఉద్యమానికి బలమైన మద్దతు తెలిపారు.

హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా నేతృత్వంలో సాగుతున్న ఈ యాత్రను వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జీలు--- రాజేష్ కుమార్ పులిపాటి (బహదూర్?పురా), బి. నాగేశ్ (చంద్రాయణగుట్ట), మొహమ్మద్ ముజీబుల్లా షరీఫ్ (చార్మినార్), షేక్ అక్బర్ (మలక్‌పేట్), మరియు కె. రవి రాజ్ (యాకుత్‌పురా)--- సక్రియంగా సమన్వయం చేస్తున్నారు. మూడు రోజుల పాటు ఈ ర్యాలీ నగరంలోని చార్మినార్, యాకుత్?పురా, బహదూర్?పురా, చంద్రాయణగుట్ట, మలక్‌పేట్ అనే ఐదు ప్రధాన అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగి, జనవరి 26న ముగుస్తుంది.

ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హనుమంతరావు మాట్లాడుతూ, "మోదీ ప్రభుత్వం ఎంజీఎన్?రేగా ఆత్మను నాశనం చేయాలని చూస్తోంది. ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధిని డిమాండ్ చేసే చట్టబద్ధ హక్కును కేంద్రం నియంత్రించే ఉపకారంగా మార్చుతోంది. ఇది ప్రజాస్వామ్యంలో అంగీకరించలేం" అని అన్నారు.

ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ కొత్త విధానంలో వేతన భద్రత లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. "మునుపు కుటుంబాలు కనీస వేతనాలపై ఆధారపడుతూ ఏడాది పొడవునా పని కోరగలిగేవి. ఇప్పుడు యాదృచ్ఛిక వేతన నిర్ణయాలు, పంటకాలంలో పనిలేకపోవడంతో గ్రామీణ కార్మికులు తక్కువ జీతాలున్న, అస్థిరమైన ఉద్యోగాల్లోకి నెట్టబడుతున్నారు" అని అన్నారు.

హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా గడ్డిపాత స్థాయి పాలనపై ప్రభావాన్ని హెచ్చరించారు. "గ్రామ పంచాయతీల ద్వారా వికేంద్రీకృతంగా అమలైనదే ఎంజీఎన్‌రేగా బలం. నేడు ఆ అధికారాలు తీసేసి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. స్థానిక కార్మికులను హక్కులు, ప్రతినిధిత్వం లేని చౌక కూలీలుగా మార్చుతున్నారు" అని తెలిపారు.

అతను ఇంకా మాట్లాడుతూ, "వేతన వ్యయాల్లో 40 శాతం భారం రాష్ట్ర ప్రభుత్వాలపై మోపడం అమలును నిరుత్సాహపరుస్తుంది. ఇది పేదలపై, ముఖ్యంగా ఎంజీఎన్?రేగా మీద ఆధారపడే మహిళలు మరియు ఎస్సీ/ఎస్టీ కుటుంబాలపై నేరుగా చేసిన దాడి" అని అన్నారు.

గ్రామీణ భారతానికి 'జీవనాధారం'గా ఎంజీఎన్?రేగా ను పేర్కొన్న కాంగ్రెస్ నాయకులు, పథకం మద్దతుగా తీర్మానం కూడా చేశారు. గత రెండు దశాబ్దాల్లో ఈ పథకం ద్వారా 180 కోట్లకు పైగా మానవ-రోజుల ఉపాధి, దాదాపు 10 కోట్ల ప్రజా ఆస్తులు సృష్టించబడ్డాయని, స్థానిక ప్రణాళికల ద్వారా గ్రామ పంచాయతీలను శక్తివంతం చేసిందని వారు తెలిపారు. "కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఎంజీఎన్?రేగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారస్తంభంగా నిలిచింది. ఇప్పుడు అది ముప్పులో ఉంది; మనం చర్యలు తీసుకోవాలి" అని అన్నారు.

ఎంజీఎన్?రేగా బచావో సంగ్రామ్ యాత్ర హైదరాబాద్ దశలో పార్టీ కేడర్లు, కార్యకర్తలు, పౌరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్లకార్డులు, నినాదాలు, ప్రసంగాల ద్వారా ఎంజీఎన్‌రేగా అసలు నిర్మాణాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తూ, గ్రామీణ ఉపాధి కార్యక్రమాల కేంద్రీకరణ మరియు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా హెచ్చరించారు.

ఈ నిరసనలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్?చైర్మన్ కోట్ల శ్రీనివాస్, మాజీ పీసీసీ కార్యదర్శి భీమ్ అర్జున్ రెడ్డి, కె. రవిరాజ్, మామిడి కృష్ణ కుమార్, అల్లం భాస్కర్, మల్లికార్జున్, అబ్దుల్ ఖదీర్, యూసుఫ్ దానిష్, మహమ్మద్ అబ్దుల్ ఘనీ, మొహమ్మద్ ముస్తఫా, సయ్యద్ దిలావర్ హుస్సేన్, అరుణ్ ఠాకూర్, శంకర్ నాయక్, శ్రీనివాస్ వాల్మీకి, రంగ శ్రీకాంత్ గౌడ్, అలేవాలు, ఇందివేలు మరియు శేషు యాదవ్ తదితరులు కూడా పాల్గొన్నారు. (ముగింపు)

# పుట్టిన గడ్డ ను అభివృద్ధి చేసుకోవడం ఆ దేవుడి ఇచ్చిన వరంగా భావిస్తున్నాను వేము నరేందర్‌రెడ్డి



**మహబూబాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**మహబూబాబాద్ నియోజకవర్గం:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, 50 పడకల ఆసుపత్రి , ఆర్టీసీ బస్టాండ్, ఇండోర్ స్టేడియం మరియు మున్సిపాలిటీ 16 వార్డుల్లో అంతర్గత అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. పుట్టిన గడ్డ ను అభివృద్ధి చేసుకోవడం ఆ దేవుడి ఇచ్చిన వరంగా భావిస్తున్నాను అని వేము నరేందర్‌రెడ్డి అన్నారు. భవిష్యత్ లో కూడా ప్రభుత్వం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తాను. ఈ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్ కి,సీతక్క కి,వాకిటి శ్రీహరి కి మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు. తొర్రూర్,కేసముద్రం మరియు మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహాక సమావేశంలో పాల్గొని నాయకులకు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని తెలియజేశాను.





# మేడారం జాతరలో రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు, 348 BoT ల ఏర్పాటు


### అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు
### నిరంతర విధ్యుత్ సరఫరాకు 196 ట్రాన్సఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను







హైదరాబాద్, జనవరి 24 : మేడారం మహా జాతర ప్రారంభానికి మరో మూడు రోజులు మాత్రమే ఉండడంతో జాతరకు హాజరయ్యే దాదాపు కోటిన్నర మంది భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. ఈనెల 28 ప్రారంభమయ్యే జాతరకు హాజరయ్యే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించేందుకు నీటిపారుదల శాఖ గత జాతరలకన్నా అదనపు ఏర్పాట్లను చేసింది. ప్రధానంగా రెడ్డిగూడెం నుండి జంపన్న వాగు మీదుగా చిలకలగుట్ట వరకు నీటి మట్టాన్ని కొనసాగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. జంపన్న వాగులో ఉన్న 29 ఇంఫిల్ట్రేషన్ వెల్స్ ల పూడికను చేపట్టింది. స్నాన ఘట్టాలపై ఉన్న బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ (దీపీ ) లను పునరుద్దరించడంతోపాటు బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లకు నిరంతర నీటిని అందించేందుకు ఇంఫిల్టరేషన్ వెల్స్ లో సుబ్మెర్సిబుల్ పంపులను ఏరాటు చేసి పైప్ లైన్లను నీటిపారుదల శాఖ చేపట్టింది. నీటిపారుదల శాఖ ద్వారా దాదాపు రూ. 50 కోట్ల నిధులతో భక్తులకు ఏర్పాట్లు చేశారు. జంపన్న వాగు పొడుగునా 348 బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లను, 119 డ్రస్ చెంగింగ్ రూమ్ లను, జంపన్న వాగులో నీటి మట్టాన్ని ఒకే తీరుగా ఉంచేందుకు 9 క్రాస్ బండ్ లను నిర్మించారు. వీటితోపాటు, జంపన్న ఘాట్ లపై ఉన్న మెట్ల మరమత్తులు, జంపన్న వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు. అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు తాడ్వాయి మండలంలో దట్టమైన అడవిలో జరిగే ఈ మేడారం జాతర సందర్బంగా అటవీ సంరక్షణ తోపాటుగా పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రధానంగా, అటవీ సంపద ధ్వంసం కాకుండా ఉండేందుకు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాణాల నివారణ, దట్టమైన అడవుల గుండా వాహానాల రాకపోకల వేగాన్ని నియంత్రించడం లాంటి పనులను అటవీ శాఖ చేపట్టింది. వీటితోపాటు, ఖాళీగా ఉన్న అటవీ భూములలో పార్కింగ్ సదుపాయాన్ని కూడా కల్పించింది. నిరంతర విధ్యుత్ సరఫరాకు 196 ట్రాన్సఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను మేడారం జాతరలో అంత్యంత కీలకమైన విధ్యుత్ శాఖ, 24 గంటలూ ఏ ఒక్క నిమిషం కూడా విధ్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకు గాను 911 ఎలక్ట్రిక్ స్తంబాలు, 196 ట్రాన్సఫార్మర్లు ఏర్పాటు చేసి వీటి నిర్వహణకు 350 అదనపు సిబ్బందిని నియమించింది. వీటితోపాటు, 43 పార్కింగ్ ప్రాంతాలలో కూడా విధ్యుత్ సౌకర్యం కల్పించింది. ఇప్పటికే, జాతర ప్రాంతంలో ఉన్న 11 కేవీ, 33 కేవీ సబ్ స్టేషన్ లను సిద్ధం చేసింది. భక్తుల రక్షణ చర్యల్లో భాగంగా, 11 కేవీ, 33 కేవీ లైన్ల క్రాస్ అయ్యే జంపన్న వాగు వద్ద ఆరు గస్తీ టవర్లను ఏర్పాటుచేశారు. 50 ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఎమర్జెన్సీ బృందాలను నియమించారు. తాడ్వాయి, పస్రా మార్గంలో పెట్రోలింగ్ టీమ్ లను కూడా నియమించారు. నాలుగు ట్రాన్స్ఫార్మర్లకు ఒక బృందం చొప్పున(ఏఈ, ముగ్గురు ఆపరేషన్ సిబ్బంది) పర్యవేక్షించనుంది. 33 కేవీ లైన్స్ పర్యవేక్షణకు తాడ్వాయి, పస్రా, గోవిందరావుపేట, చెల్పూర్, ఏటూరునాగారం, కమలాపూర్, ములుగు సబ్‌స్టేషన్ల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, ఇవే ప్రాంతాల్లోని ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ల వద్ద విద్యుత్ సరఫరా పర్యవేక్షించేందుకు 20 మంది ఇంజనీర్లు, ఆపరేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు.. అత్యవసర పనుల కోసం సామగ్రిని తరలించేందు కు 30 వాహానాలను కేటాయించారు



# రూ. 6 కోట్లతో 565 ఇందిరా మహిళా శక్తి స్టాల్స్ మంత్రి సీతక్క చొరవతో SHG మహిళలకు లబ్ధి



మహిళాభ్యున్నతికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రతి సందర్భాన్ని మహిళల ఆర్థిక చేకూర్పుకు అవకాశంగా మార్చాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంకల్పించారు. మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు విక్రయించుటకు ఇందిరా మహిళా శక్తి ద్వారా రూ. 6 కోట్ల వ్యయంతో 565 షాపులను ప్రభుత్వం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 37 లొకేషన్లలో 27 రకాల వ్యాపారాలను మహిళలు నిర్వహించనున్నారు.అందులో మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో 464 యూనిట్స్, మేడారం రాక పోకలు జరిగే మార్గంలో 63 యూనిట్స్ ఏర్పాటు చేశారు. మిగిలిన యూనిట్స్ ఇతర చోట్ల నెలకొల్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద SERP bank linkage రూ. 341.30 లక్షలతో 315 యూనిట్స్, SERP CIF నిధులు రూ. 86.50 కోట్లతో 80 units, ¿£ëనిధి రూ. 92 లక్షలతో 90 units, Mandala సమాఖ్య CIF రూ. 64 లక్షలతో 60 units, గ్రామ సమాఖ్య నిధులు రూ. 19.50 లక్షలతో 20 బఅఊం ను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి , RWS Womensnd Child Welfare శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ– సీతక్క చొరవతో మేడారం జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ద్వారా ఈ ప్రాంత సంఘాల మహిళలు లబ్ది పొందనున్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇప్ప పువ్వు లడ్డులు, మిల్లెట్ లడ్డులు, రాగి లడ్డులు, పల్లీ లడ్డులు విక్రయ స్టాల్స్, ఇప్ప నూనె, Cold press oil, కారం, పసుపు, మసాలా యూనిట్స్, రాగి జావ/టిఫిన్, రొట్టెల యూనిట్, మిల్లెట్ షేక్, స్వీట్ కార్న్, పాప్ కార్న్, టీ స్టాల్స్, స్నాక్స్ స్టాల్స్, తెలంగాణ పిండి వంటలు, పచ్చళ్ళు, పూజా సామాగ్రీ విక్రయ స్టాల్స్ తో పాటుబేకరీ, బ్యాంబు చికెన్, చికెన్, క్లాత్ రెడీ మేడ్ డ్రెస్సెస్, గాజులు, బెల్లం, కొబ్బరికాయలు, పూలు, భోజన, అల్పాహర, కిరాణా జనరల్ స్టోర్, కూల్ డ్రింక్స్, పాలు, ఫాస్ట్ ఫుడ్, మొబైల్ ఫిష్ కర్రీ అవుట్ లెట్, కోళ్ల విక్రయ అవుట్ లెట్, కోడి గుడ్ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ద్వారా ఆయా కుటుంబాలు ఆర్ధికముగా అభివృద్ధి చెందనున్నాయి. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని ప్రజా ప్రతినిధులకు వివరించండి

### పథకం మార్గదర్శకాలపై ప్రజలకు అవగాహన కల్పించండి
### నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటించండి
### అవినీతిని ఏమాత్రం ఉపేక్షించవద్దు
### డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మణాలను పూర్తి చేయండ
### ి హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 24:రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు మరింత విస్తృతంగా జరిగేలా చూడాలని, ఇల్లు మంజూరైన ప్రతి లబ్దిదారుడు పనులను ప్రారంభించేలా అన్ని రకాలుగా ప్రయత్నించాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి. పి. గౌతం అధికారులను ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో పథకం పురోగతిని స్థానిక ఎమ్మెల్యేలకు వివరించాలని, ఇండ్లను పూర్తి చేయడంలో ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలను తీసుకోవాలని ఉద్బోధించారు. హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం నాడు జిల్లా ప్రాజెక్టు డైరక్టర్లు, డిప్యూటీ ఇంజనీర్లతో సమీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండ్ల నిర్మాణాల పురోగతిని బట్టి చూస్తే మార్చి కల్లా లక్ష ఇండ్లను పూర్తి చేయగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో మంజూరైన అన్ని ఇండ్లను పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా పథకం అమలునకు నిర్దేశించిన మార్గదర్శకాలు, ప్రభుత్వ ఆదేశాలు తదతర అంశాలపై అధికారులందరూ సమగ్రమైన పరిజ్ఞానం కలిగి ఉండాలని, అలాగే వాటి గురించి ప్రజలను కూడా చైతన్యపరిచాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దాదాపు అన్ని కీలకమైన అంశాలపై కలెక్టర్లకే నిర్ణయాధికారాలు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. ఆన్ లైన్ లో ప్రతి ఇంటి నిర్మాణానికి సంబంధించిన సమాచారం అధికారులకు అందుబాటులో ఉన్నదనీ, నిర్మాణపు పనులు ఏమాత్రం మందగించినా అధికారులు వెంటనే దృష్టి సారించాలని మేనేజింగ్ డైరక్టర్ శ్రీ గౌతం పిడిలను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల తోనే సరైన ప్రణాళికతో లబ్దిదారులు ఇండ్లను నిర్మించేలా ఇంజనీరింగ్ విభాగం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దీనిని అతి ముఖ్యమైన అంశంగా పిడిలు, డిఇలు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించాలని, ఎక్కడ అవినీతి ఆరోపణలు వచ్చినా ఉపేక్షించవద్దని, వాటిపై కఠినంగా వ్యవహరించాలని జల్లా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తోపాటు జిల్లాల వారీగా పలు అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలన్నిటినీ పూర్తి చేయాలని, వీటి అలాట్ మెంట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎం డి ఆదేశించారు.ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి అన్ని నిర్మాణాలను సెప్టెంబరు నాటికల్లా పూర్తి చేయాలన్నారు. ఈ సమీ సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్. ఈశ్వరయ్య, చీఫ్ ఇంజనీర్ ఎం. చైతన్యకుమార్, విజిలెన్స్ ఆఫీసర్ పి. బలరాం, జనరల్ మేనేజర్లు శ్రీమతి బి.మమత, శ్రీమతి ఎం. శ్రీదేవి, సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# షిరిడీ సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన రాంచందర్ రావు

### అనుచిత వ్యాఖ్యలు చేసిన వారెవరు షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణ చెప్పాలి
### సోషల్ మీడియా మాద్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహరించుకోవాలి



హైదరాబాద్ జనవరి 24 ;ఇటీవల గత కొంతకాలం గా కొంత మంది షిరిడీ సాయిబాబా పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మరియు శ్రీ సాయిబాబా భక్తులను కించ పరుస్తూ, దుర్భాషలాడిన విషయాన్ని రెండు తెలుగు రా(ష్టాలలోని శిరిడీ సాయి భక్త సంఘాల వారు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గౌరవనీయులు ఎన్ రాంచందర్ రావు దృష్టికి తీసుక వచ్చారు. వాటిని పరిశీలించిన పిమ్మట అధ్యక్షులు అత్యంత ఆశ్చర్యానికి గురి అయినారు. త మంది షిరిడీ సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలన్నిటిని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు . ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు బీజేపీ పార్టీ విధానాలకు పూర్తి వ్యతిరేకం అని వారు స్పష్టం చేశారు. బిజెపి పార్టీ సమాజంలో ఐక్యతని, మతసామరస్యాన్ని, దేశభక్తిని పెంపొందించే విధంగా పనిచేస్తుంది కానీ, వ్యక్తుల మధ్య ప్రాంతాల మధ్య విభేదాలను ఎప్పటికీ సమర్థించదు అన్నారు.కొంత మంది చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతమైన వ్యాఖ్యలుగా బిజెపి పార్టీ భావిస్తుంది అని కోట్లాది మంది షిరిడీ సాయిబాబా భక్తుల మానో భావాలను కించపరిచే విధంగా కొంత మంది చేస్తున్న వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని బిజెపి పార్టీ సూచన చేస్తూ సోషల్ మీడియా మాద్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. ఇకపై భవిష్యత్తులో బిజెపి పార్టీలో ఉన్న వారు ఎవరూ భక్తుల హృదయాలను గాయ పరిచే ఇటువంటి వ్యాఖ్యలను చేసి సమాజంలో వివాదలకు తావు ఇవ్వరు అని శ్రీ ఎన్ రాంచందర్ రావు గారు శ్రీ షిరిడీ సాయి భక్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబా భక్తులందరి తరఫున తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ రాంచందర్ రావు కి కృతజ్ఞతలు మరియు అభినందనలు షిరిడి సాయి భక్త సమాజాలు తెలిపాయి. ఈ సందర్భంగా అధ్యక్షుల వారికి శ్రీ సాయిబాబా వారి ప్రసాదాన్ని అందచేసి సాయిబాబా శాలువతో సత్కరించారు.

# మళ్లీ రాజకీయాల్లోకి విజయసాయిరెడ్డి



నెల్లూరు, జనవరి 24, మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి మరోసారి..ఇన్ అండ్ ఔట్..క్లియర్ కట్ కామెంట్స్ చేసి చర్చకు దారితీశారు. ఒకప్పుడు జగన్‌కు ఆయన కుడిభుజం. ఇప్పుడు ఆయన వైసీపీ పార్టీలో లేరు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తాను వైసీపీలో నెంబర్.2 అని..ఎప్పుడైతే పవర్‌లోకి వచ్చారో..అప్పటినుంచి తనను పక్కకు పెట్టేశారని చెప్పేస్తున్నారువన్స్ మోర్ అంటూ మళ్లీ పొలిటికల్ రీఎంట్రీ అంటూ ఇంట్రెస్టింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. జగన్‌ను తానెప్పుడు విమర్శించలేదని..ఆయనే తాను అమ్ముడుపోయినట్లు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేస్తున్న విజయసాయిరెడ్డి..జనసేన, బీజేపీ, టీడీపీ కూటమిగా ఉంటే వైసీపీ అధికారంలోకి రావడం కష్టమని తేల్చేశారు. అయితే విజయసాయిరెడ్డి కామెంట్స్ చుట్టూ ఇప్పుడు ఇంట్రెస్టింగ్ డిస్కషన్ జరుగుతోంది. పదేపదే జగన్ కోటరీని టార్గెట్ చేస్తున్న విజయసాయిరెడ్డి..జగన్‌పై మాత్రం సీరియస్ కామెంట్స్ చేయకపోవడం ఆసక్తికరంగా మారింది.పైగా వైసీపీ అధినేతను, ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను అలర్ట్ చేస్తున్నట్లు మాట్లాడుతున్నారు. కోటరీ అంటూనే ఎవరి పేర్లు తీయకుండా..వైసీపీ క్యాడర్‌కు ఓ ఇండికేషన్ పంపించేలా..తనపై వైసీపీ నేతల్లో, ఫ్యాన్ పార్టీ కార్యకర్తల్లో సానుభూతి పెంచుకునేలా ఆయన వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు చంద్రబాబును టార్గెట్ చేస్తూ..తాను ఎవరి పక్షం కాదని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు విజయసాయిరెడ్డి మదిలో ఏముంది.? ఆయన పొలిటికల్ రీఎంట్రీ ఏ పార్టీలోకి.? అన్నది చర్చనీయాంశంగా మారింది.విజయసాయిరెడ్డి ఏ పార్టీలో చేరబోతున్నారనేది ఉత్కంఠ రేపుతోంది. దశాబ్దన్నర రాజకీయ జీవితం ఆయనది. వైసీపీలో జగన్ తర్వాత నంబర్ టూగా ఒక వెలుగు వెలిగిన ఆయన, వైసీపీని వీడిపోతారని ఎవరూ అనుకోలేదు. కానీ అది జరిగిపోయింది. ఇక ఆయన లేటెస్ట్‌గా ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ విచారణకు హాజరైన తర్వాత..మీడియాతో మాట్లాడుతూ తాను మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు.సేమ్‌టైమ్ జగన్‌ను సేవ్ చేసేలా కామెంట్స్ చేశారన్న టాక్ కూడా వినిపిస్తోంది. అదంతా పక్కన పెడితే విజయసాయిరెడ్డి చేరేది ఏ పార్టీలో అన్నదానిపై అయితే పెద్ద చర్చే నడుస్తోంది. అయితే ఆ ప్రశ్నకు సాయిరెడ్డి చెప్పిన సమాధానమే..రకరకాల చర్చలకు దారితీస్తోంది. తొందర ఎందుకు వేచి చూద్దామంటున్నారంటే సమ్‌థింగ్ ఈజ్ దేర్ అన్న టాక్ అయితే బయలుదేరింది.జగన్ పిలుపు కోసం వెయిట్ చేస్తున్నారా.? పవన్ పార్టీలోకి వెళ్తారా.? బీజేపీ డోర్స్ ఓపెన్ చేసి లేవా అన్నది అంతుచిక్కడం లేదు. వెయిట్ అండ్ సి అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు ఆస్కారం ఇస్తున్నాయి. విజయసాయిరెడ్డి అయితే కచ్చితంగా తాను రాజకీయాల్లో కంటిన్యూ అవుతాను అని చెప్పేశారు.జగన్ కంటే ఆయన కోటరీపైనే గురి పెట్టారు విజయసాయిరెడ్డి. జగన్ చుట్టూ ఉన్న కొందరు నేతల తీరే గత ఎన్నికల్లో పార్టీ ఓటమికి కీలక కారణమని వైసీపీ నేతలే గుసగుసలు పెట్టుకుంటుంటారు. సాయిరెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుంటారు. ఇప్పుడదే అస్త్రాన్ని వాడుకుని తిరిగి జగన్‌కు దగ్గరయ్యేందుకు..తిరిగి వైసీపీలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సాయిరెడ్డి ఆరాట పడుతున్నారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.చంద్రబాబును సాయిరెడ్డి టార్గెట్ చేయడం చర్చగా మారింది. తనను చంద్రబాబు టార్గెట్ చేస్తున్నారన్నట్లుగా మాట్లాడారు. దాంతో ఆయన చేరే పార్టీ టీడీపీ కూడా కాదన్నది స్పష్టం అవుతోంది. జనసేనలో చేరాలనుకున్నా టీడీపీని వ్యతిరేకించే వారిని తీసుకునే చాన్స్ ఉండదని అంటున్నారు. దాంతో బీజేపీలోనే విజయసాయిరెడ్డి చేరుతారన్న టాక్ అయితే నడుస్తోంది. బీజేపీ కూడా కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్నా అది జాతీయ పార్టీ. పైగా విజయసాయిరెడ్డి కూడా ఢిల్లీ వేదికగా నేషనల్ పాలిటిక్స్‌లోనే కొనసాగాలని భావిస్తున్నారట.దాంతో ఏపీకి సంబంధం లేకుండా ఆయన సేవలను వాడుకోవాలనుకుంటే బీజేపీ ఆయనను చేర్చుకోవచ్చు. విజయసాయిరెడ్డి కూడా బీజేపీపై సానుకూలంగా ఉన్నారని అంటున్నారు. బీజేపీ అగ్రనేతలతో సాయిరెడ్డికి మంచి రిలేషన్స్ ఉన్నాయని చెబుతుంటారు. ఇక విజయసాయిరెడ్డి వదిలేసిన రాజ్యసభ సీటు బీజేపీ నేతకే వెళ్లడం బట్టి చూస్తే ఆయన కాషాయం కండువాను కప్పుకునే చక్రం తిప్పే రోజులు రాబోతున్నాయన్న చర్య అయితే మొదలైంది. సాయిరెడ్డి దారెటో.? ఆయన ఏ పార్టీలో చేరుతారో.? రాజకీయ పరిస్థితులే డిసైడ్ చేయాలి.

# ఫ్రీగా గూగుల్ ఏఐ కోర్సు..

హైదరాబాద్, జనవరి 24, ఎక్కడ చూసినా ఆర్టిఫీషియల్ ఇంటెలీజెన్స్ (ఏఐ) టెక్నాలజీ హవా నడుస్తుంది. ఏఐ స్కిల్స్ ఉన్న వారికే జాబ్ మార్కెట్లో ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్, మీడియా సహా ఏ రంగం చూసినా ఏఐ వాడేస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ విద్యార్థుల కోసం గూగుల్ ఏకంగా 3 వేలకుపైగా ఏఐ, టెక్ కోర్సులను ఉచితంగా అందిస్తుంది. ఈ ఏడాది గూగుల్ అందించిన అతిపెద్ద ఏఈ అవకాశాలలో ఇది ఒకటి. చాలా మంది ఇప్పటికే ఏఐ కోర్సుల్లో చేరి నైపుణ్యాలను ఒరిసి పట్టుకుంటున్నారు. గూగుల్ ఆఫర్ చేస్తున్న ఈ కోర్సులు ఎందుకూ పనికిరాని సర్టిఫికెట్ కోర్సులుగా భావిస్తే తప్పులో కాలేసినట్లే. ఎందుకంటే ఇది కేవలం యాదృచ్ఛిక అభ్యాస పోర్టల్ కాదు. నిజానికి ఏఈ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి పలు సాంకేతికతలను రూపొందించిన గూగుల్ బృందాలచే రూపొందించబడిన కోర్సులు ఇవి.ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీలైన డెలాయిట్, యాక్సెంచర్‌తో సహా 150కి పైగా కంపెనీలు గుర్తించే నిజమైన సర్టిఫికేషన్‌లు ఇవి. ఈ ప్రోగ్రామ్‌లను పూర్తి చేసిన అభ్యర్థులను మాత్రమే ఈ కంపెనీలు నియమించుకుంటున్నాయి. బిగినర్స్ సర్టిఫికేట్‌లు ? నైపుణ్యం బ్యాడ్జ్‌లు ? గూగుల్ క్లౌడ్ సర్టులు వంటి మూడు స్థాయిల్లో ఈ కోర్సులను గూగుల్ అందిస్తుంది. ముఖ్యంగా ఏఈ, డేటా, క్లౌడ్, ఆటోమేషన్‌లోని కీలక జాబ్ రోల్స్‌కు ఈ నైపుణ్యాలు చాలా అవసరం. స్కిల్ బ్యాడ్జ్‌లను ప్రారంభ స్థాయి నుంచే సంపాదించవచ్చు. పరిశ్రమ గుర్తింపు పొందినగూగుల్ క్లౌడ్ ధృవీకరణలకు అన్ని విధాలుగా మార్పు చేసుకోవచ్చు. దీనితో పాటు ప్రతి నెలా 35 ఉచిత క్లౌడ్ క్రెడిట్‌లను కూడా పొందొచ్చు.కాబట్టి మీరు కేవలం వీడియోల కోసం మాత్రమే కాదు.. దిగ్గజ టెక్ కంపెనీలు ఫోకస్ చేసే నిజమైన ప్రాజెక్ట్‌లను నిర్మిస్తున్నారు. ఇప్పటికే అనేక మంది లింక్డ్ఇన్‌లో పెద్దఎత్తున దరఖాస్తు చేసుకుంటూ, తమ ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటున్నారు. కెరీర్‌లో దూసుకుపోవాలనుకునే వారు వీటిని నేర్చుకోవడం మరింత తెలివైన పని అని నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. కంపెనీల్లో ఎక్కువగా డిమాండ్ ఉన్న స్కిల్స్ ఏమిటో తెలుసుకుని.. వాటిని పెంపొందించుకుంటే భవిష్యత్తు మీదే అని అంటున్నారు. కంపెనీలకు డిగ్రీల అవసరం కంటే నైపుణ్యం ఉన్న వ్యక్తులు అవసరం. కేవలం ఏఐ నేర్చుకోవడం మాత్రమే కాదు. గూగుల్ నిశ్శబ్దంగా తన భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌ను నిర్మిస్తోందన్న సంగతి మర్చిపోకూడదు. వారు ఇప్పుడు ఉచితంగా ఈ కోర్సుల్లో చేరమని ఆహ్వానిస్తున్నారు. ఏఐలో గెలిచిన వారంతా ఫ్యాన్సీ డిగ్రీలు ఉన్నవారు కాదు. వారు వాస్తవాన్ని గ్రహించి స్కిల్స్ పెంపొందించుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే ఏఐ యుగం ప్రారంభం అవుతోంది. ఈ క్రమంలో ఏఐ రైలు ఎక్కేందుకు గూగుల్ మీకు ఫస్ట్-క్లాస్ టిక్కెట్‌ను అందజేస్తుంది.

# జనాభా లెక్కల నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ, జనవరి 24, (న్యూస్ పల్స్) దేశవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జనాభా లెక్కల ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జనాభా లెక్కల నోటిఫికేషన్‌ను విడుదల చేస్తూ, మొదటి దశలో ఇండ్ల గణన కోసం అడిగే 33 ప్రశ్నల జాబితాను వెల్లడించింది. డిజిటల్ పద్ధతిలో జరగనున్న ఈ భారీ ప్రక్రియ కోసం యంత్రాంగం ఇప్పటికే సిద్ధమైంది. తొలి దశలో మీ ఇంటి పరిస్థితి, కుటుంబ సభ్యుల వివరాలు, వసతులపై దృష్టి సారించనున్నారు.

సర్వేయర్లు అడిగే ప్రశ్నల జాబితా ఇలా ఉంది

ఇంటి నిర్మాణం: ఇంటి గోడలు, పైకప్పు, ఫ్లోరింగ్‌కు వాడిన పదార్థాలు ఏంటి?

నివాస వివరాలు: ఇంటి సంఖ్య, ఇంటి యాజమాన్య స్థితి, కుటుంబంలో నివసిస్తున్న వివాహిత జంటల సంఖ్య, గదుల సంఖ్య.

కుటుంబ పెద్ద వివరాలు: యజమాని పేరు, వారు షెడ్యూల్డ్ లేదా ఇతర వర్గాలకు చెందినవారా అనే సమాచారం.

కనీస వసతులు: తాగునీటి వనరు, నీటి లభ్యత, కరెంటు సౌకర్యం, మరుగుదొడ్డి రకం, డ్రైనేజీ వ్యవస్థ వివరాలు.

వంటగది: వంటకు వాడుతున్న ఇంధనం , వంటగది సౌకర్యం ఉందా లేదా?

డిజిటల్ ఆస్తులు ? ఇతర వస్తువుల వివరాలు

రేడియో– ట్రాన్సిస్టర్, టెలివిజన్.

ఇంటర్నెట్ సౌకర్యం, ల్యాప్‌టాప్, కంప్యూటర్.

మొబైల్ ఫోన్, స్మార్ట్‌ఫోన్ వివరాలు

సైకిల్, స్కూటర్, కారు లేదా వ్యాన్ వివరాలు.

ప్రధానంగా వినియోగించే తృణధాన్యాల వివరాలు

ఎంతమందికి ఒక సర్వేయర్?

ఈ బృహత్తర కార్యాన్ని నిర్వహించడానికి భారత రిజిస్ట్రార్ జనరల్ కఠిన నిబంధనలను రూపొందించారు:

సర్వేయర్లు: 1990 జనాభా లెక్కల చట్టం ప్రకారం ఉపాధ్యాయులు, ప్రభుత్వ గుమస్తాలు, స్థానిక అధికారులను ఎన్యూమరేటర్లుగా నియమిస్తారు.

పని భారం: ప్రతి సర్వేయర్‌కు 700 నుండి 800 మంది జనాభాను లెక్కించే బాధ్యత అప్పగిస్తారు.

పర్యవేక్షణ: ప్రతి ఆరుగురు సర్వేయర్లకు ఒక సూపర్‌వైజర్ ఉంటారు. అత్యవసర పరిస్థితుల కోసం 10శాతం అదనపు సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచుతారు.

అధికారులు: జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు, మేజిస్ట్రేట్లు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు.

మొదటి దశ గృహ గణన పూర్తయిన తర్వాత, రెండవ దశలో అసలైన జనాభా గణన ఉంటుంది. దీనికి సంబంధించిన ప్రత్యేక షెడ్యూల్, నోటిఫికేషన్ తర్వాత విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఏప్రిల్ 19న ఛార్ ధామ్ యాత్ర

న్యూఢిల్లీ, జనవరి 24, (న్యూస్ పల్స్) ప్రపంచ ప్రఖ్యాత చార్‌ధామ్ దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారు. దేశం నలుమూలల నుంచేగాక ఈ ఆలయాల సందర్శన కోసం విదేశాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. ఇప్పటికే చాలా మంది యాత్రికులు ట్రావెల్స్, రైళ్లు, విమానాల కూడా టికెట్ బుక్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఛార్‌ధామ్‌కు సంబంధించి యాత్రికులకు అక్కడి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2026లో చార్‌ధామ్ యాత్ర గత సంవత్సరం కంటే 11 రోజులు ముందుగానే ప్రారంభమవుతుంది. ఈ యాత్ర ఏప్రిల్ 19న, అక్షయ తృతీయ పవిత్ర పండుగ రోజున, గంగోత్రి, యమునోత్రి పుణ్యక్షేత్రాల తలుపులు తెరవడంతో ప్రారంభమవుతుంది. గత సంవత్సరం (2025), చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 30న ప్రారంభమైంది. కానీ ఈ సంవత్సరం తేదీల శుభ యాదృచ్ఛికం కారణంగా.. ఏప్రిల్ 19నే యాత్ర సందర్శన ప్రారంభిస్తున్నారు.

ప్రయాణ సమయం పెరగడం వల్ల దేశం, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే యాత్రికులకు దర్శనం కోసం ఎక్కువ సమయం లభించనుంది. అంతేగాక, స్థానిక హోటళ్ల యజమానులు, టాక్సీ ఆపరేటర్లు, వ్యాపారవేత్తలకు మంచి లాభాలను తీసుకురానుంది. ఈ అదనపు సమయం పర్యాటక వ్యాపారాన్ని గణనీయంగా పెంచుతుందని స్థానికులు చెబుతున్నారు. చార్ ధామ్ యాత్ర ప్రారంభానికి అక్షయ తృతీయ ఒక ప్రత్యేక రోజుగా పరిగణించబడుతుంది. హిందూ పంచాంగం ప్రకారం, అక్షయ తృతీయ వైశాఖ మాసంలోని ప్రకాశవంతమైన పక్షంలో మూడవ రోజున వస్తుంది. 'అక్షయం' అంటే ఎప్పటికీ క్షీణించనది అని ర్థం. గ్రంథాల ప్రకారం.. ఈ రోజున చేసే దానధర్మాలు, జపాలు, పుణ్యకార్యాలు శాశ్వత ఫలాలను ఇస్తాయి. ఈ రోజు సత్య యుగం, త్రేతా యుగాల ప్రారంభంగా పరిగణించబడుతుంది. ఈ రోజు బద్రీనాథ్ ధామ్, గంగోత్రి–యమునోత్రి ద్వారాలు తెరవడానికి అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఎందుకంటే ఇది కొత్త ప్రారంభాలు, శ్రేయస్సును సూచిస్తుంది.గత ఎదురైన ప్రతికూల పరిస్థితులు.. 2025 తీర్థయాత్ర అనేక ప్రతికూల పరిస్థితులు చోటు చేసుకున్నాయి. సరిహద్దు ఉద్రిక్తతలు, తదనంతరం ధరాలిలో ప్రకృతి వైపరీత్యాలు యాత్రికులకు ఆటంకం కలిగించాయి. భద్రతా కారణాల దృష్ట్యా పరిపాలన అనేకసార్లు తీర్థయాత్రను నిలిపివేయవలసి వచ్చింది. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి పరిపాలనా యంత్రాంగం ఇప్పటికే అన్ని విధాలా అప్రమత్తంగా ఉంది.సన్నాహాలు ముమ్మరంగా.. వాటిపై నిషేధం.. చార్‌ధామ్ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. తీర్థయాత్రకు సంబంధించిన ప్రాథమిక సన్నాహాల సమీక్షను పూర్తి చేశారు. రోడ్డు మరమ్మతులు, తాగునీటి ఏర్పాట్లు, యాత్రికుల నమోదు కోసం ఒక బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నారు. భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చార్‌ధామ్ ఆలయాల్లో మొబైల్ ఫోన్లను నిషేధిస్తున్న ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.

# ఒక వైపు సొంత జిల్లా.. మరోవైపు పార్లమెంట్ ఇన్‌చార్జ్ బాధ్యతలు

హైదరాబాద్, జనవరి 24, రానున్న మున్సిపల్, కార్పొరే షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పనిచేయడమంటే రెండు పడవల్లో కాళ్లు పెట్టి ప్రయాణించడంలా రాష్ట్ర మంత్రులు భావిస్తున్నా రు. మున్సిపోల్స్‌లో భారీసంఖ్యలో మున్సిపల్, కార్పొరేషన్ స్థానాలు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ సిద్ధం చేసుకుంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కాం గ్రెస్ పార్టీ మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించింది. దీంతో సొంత నియోజకవర్గం, జిల్లాలోని మున్సిపాలిటీలను గెలిపించుకోవడంతో పాటు.. మరోవైపు ఇన్‌చార్జ్‌గా ఉన్న పార్లమెంట్ నియోజక వర్గాల్లో పార్టీ విజ యం కోసం మంత్రులు పనిచేయాల్సి ఉంటుంది.అయితే ఈ ఎన్నికల్లో ఒకవేళ ప్రతికూల ఫలితాలే వస్తే, ఆ ప్రభా వం తమపై పడుతుందనే భయం మంత్రులను వెంటాడుతోంది. మం త్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు.. పురపోరులో పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో వార్డుకు కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసేవారు పదుల సంఖ్యలో ముందుకొ చ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో మిగతావారిని ఒప్పించి.. ప్రజల్లో పట్టున్న వారినే ఎంపిక చేయాలని పార్టీ పెద్దలు చూచించారు. ఈ విషయంలో ఎంత ప్రయత్నించినా, టికెట్ రానివారు రెబల్స్‌గా బరిలో ఉండేందుకు సిద్ధమవుతారు.ఇలాంటి సమయంలో ఇన్‌చార్జ్‌లుగా ఉన్న మంత్రు లు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఒకవేళ రెబల్స్ బుజ్జగింపులకు తలొగ్గకుండా బరిలోనే ఉంటే.. పార్టీ అభ్యర్థుల విజయంపైన ప్రభావం కనిపిస్తుంది. అది ప్రతికూలమైతే, ఫలితాల తర్వాత మిగిలేది తలవంపులేనని మంత్రులు భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు.. పురపోరులో జరగకుండా చూ డాల్సి బాధ్యత కూడా మంత్రులపైనే పెట్టా రు. ఇది తమకు ఒక టాస్క్‌గానే ఉంటుందని కొందరు మంత్రులు అంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక్కో డివిజన్‌కు ఒక మంత్రికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.దీనితోపాటు 100 ఓట్లకు ఒక పార్టీ నాయకుడిని నియమించడం వల్లే విజయం సాధ్యమైందనే విషయం వారు గుర్తుచేస్తున్నారు. కానీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నిక ల్లో ఇటు సొంత జిల్లాలు, అటు ఇన్‌చార్జ్‌గా వ్యవహరించనున్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కేడర్‌ను సమన్వయం చేయడం, రెండుచోట్లా అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేయడం అంత సులువైన పనేమి కాదనే చర్చ జరుగుతోంది. ఒక్కో పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలతో పాటు సొంత నియోజకవర్గంలో ప్రచారం చేయడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# స్పిరిట్ వర్సెస్ వారణాసి...

హైదరాబాద్, జనవరి 24, ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ లోని మూవీ లవర్స్ అందరూ మన టాలీవుడ్ వైపు చూసే సంవత్సరం. రెబల్ స్టార్ ప్రభాస్ హీరో గా నటిస్తున్న 'స్పిరిట్', మహేష్ బాబు –రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'వారణాసి', ఎన్టీఆర్ ? ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'డ్రాగన్', అల్లు అర్జున్ ? అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఎం౦౦23 , ఇలా ఇంటర్నేషనల్ మార్కెట్ లను షేక్ చేసే సినిమాలన్నీ ఒకే సంవత్సరం లో రాబోతున్నాయి. అయితే మార్కెట్ లో విపరీతమైన క్రేజ్ ని సంపాదించుకున్న ప్రభాస్ స్పిరిట్, మహేష్ బాబు వారణాసి చిత్రాలు మాత్రం ఒకే నెలలో విడుదల కాబోతున్నాయి అనేది లేటెస్ట్ గా ఫిలిం నగర్ లో వినిపిస్తున్న వార్త. సంక్రాంతి సందర్భంగా డైరెక్టర్ సందీప్ వంగ 'స్పిరిట్' చిత్రాన్ని మార్చి 5 న విడుదల చేయబోతున్నట్టు అధికారిక ప్రకటన చేసాడు.వారణాసి' చిత్రాన్ని కూడా ప్రస్తుతానికి అదే నెలలో విడుదల;ఆ చేసే ప్లాన్ లో ఉన్నాడట డైరెక్టర్ రాజమౌళి. ఈ ఏడాది సెప్టెంబర్ లోపు ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు మొత్తం పూర్తి అవుతాయట. కేవలం ఎఈచీ కి సంబంధించిన వర్క్ మీద మాత్రమే ఫోకస్ పెడతారట మేకర్స్. ఈ సినిమా ఎఈచీ వర్క్ కోసం ఏకంగా హాలీవుడ్ సంస్థలు పని చేయబోతున్నాయట. ఇప్పటికే కొంత పార్ట్ ఎఈచీ ని కూడా పూర్తి చేసినట్టు తెలుస్తోంది. మహేష్ బాబు శ్రీ రాముడి లుక్ లో కనిపించే షాట్ ని వేరే లెవెల్ లో షూట్ చేశారట మేకర్స్. ఇది ఈ ఏడాది మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసే అవకాశాలు ఉన్నాయట. ఈ లుక్ వచ్చిన తర్వాత సోషల్ మీడియా లో మొత్తం షేక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ ఈ చిత్రం 'స్పిరిట్' తో పోటీ పడితే పూర్తి స్థాయి పొటెన్షియల్ ని చూపించడం కష్టమేనా?.కేవలం వారణాసి కి మాత్రమే కాదు, స్పిరిట్ చిత్రానికి కూడా బాక్స్ ఆఫీస్ వద్ద పూర్తి స్థాయి పొటెన్షియల్ చూపించే అవకాశం ఉండదు. రెండు కూడా 3000 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టే సత్తా ఉన్న సినిమాలే. కాబట్టి ఇప్పుడు ఎలా ఉన్నా విడుదల సమయానికి కచ్చితంగా ఎదో ఒక సినిమా వెనక్కి వెళ్తుందని, టాలీవుడ్ లో ఇది వరకు ఇలాంటివి చాలానే జరిగాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది.

# అసెంబ్లీ పునర్విభజన సాధ్యమేనా

హైదరాబాద్, జనవరి 24, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అంశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, మేడ్చల్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలుగా విడిపోతుందని మంత్రి వెంకటరెడ్డి ప్రకటించడంతో జిల్లాలో కొత్త వాటిపై తీవ్ర చర్చ జరుగుతోంది. 2028 వరకు నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందో లేదోనని అనుమానాలు వెలువడుతున్న వేళ మంత్రి వెంకట్ రెడ్డి దీనిపై క్లారిటీ ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ జిల్లా అలియాబాద్ లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశానికి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే ఎన్నికల నాటికి మేడ్చల్ మూడు నియోజకవర్గాలుగా ఏర్పడుతుందని అనడమే గాక, రాష్ట్రంలో 153 అసెంబ్లీ నియోజకవ ర్గాలలో 125 గెలుపొందు తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పునర్విభజన జరిగితే 153 కు పెరుగుతాయి. మంత్రికి పక్కా సమాచారం ఉండడం వల్లే క్లారిటీ ఇచ్చి నట్లు తెలుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనతో ఆశావహులు ఉత్సాహ పడుతున్నారు. తమకు పోటీ చేసే అవకాశం దక్కుతుందని జిల్లాలోని వివిధ నియోజక వర్గాలకు చెందిన నాయకులు భావిస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో సుమారు 7 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్ నియోజ కవర్గం మూడుగా విడిపోతే తమ నియోజ కవర్గంలోనూ మూడు ఏర్పడుతాయని కుతుబు ల్లాపూర్ నాయకులు భావిస్తున్నారు. మల్కాజి గిరి, ఉప్పల్, కూకట్పల్లి నియోజక వర్గాల లోనూ కొత్తవి ఏర్పడనున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ప్రకటించగా, మరికొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మహిళా బిల్లు ఆమోదించిన సందర్భంలో నియోజకవర్గాల పునర్విభజన చేసి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు. జనాభా గణన ఉన్నందున 2028 అసెంబ్లీ, 2029 పార్లమెంట్ ఎన్నికల వరకు పునర్విభజన పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2001లో చేసిన 84 రాజ్యాంగ సవరణలో 2026 తర్వాత చేపట్టే జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలని అందులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 లోని సెక్షన్ 28 (1) ప్రకారం తెలంగాణలో 153 కు, ఆంధ్రప్రదేశ్లో 225 కు పెంచుకునే వెసులబాటు కల్పించారు.దీని ప్రకారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు సీట్లు పెరుగుతాయని భావించారు. సుప్రీంకోర్టులో నియోజకవర్గాల పునర్విభజన విషయమై పిటిషన్ దాఖలు అయింది. జన గణన తర్వాతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో పునర్విభజన ఉంటుందని కేంద్రం కోర్టుకు తెలిపింది. జనగణన పూర్తయ్యే వరకు నియోజకవర్గాల పునర్విభజన ఉండబోదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం 2027 జూన్ 4న జనగణనకు షెడ్యూల్ ప్రకటించింది.

జనగణనకు చాలా సమయం పడుతుందని 2029 ఎన్నికల వరకు పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2029 వరకు జనగణన పూర్తి చేసి పునర్విభజన ప్రక్రియ పూర్తి అవుతుందో, ప్రస్తుత నియోజకవర్గాల ఆధారంగానే ఎన్నికలు జరుగుతాయో వేచి చూడాల్సిందే!

# అనర్హులకు ఐఏఎస్ హోదా ?

# పనిచేసిన సామాజిక ఫార్ములా

హైదరాబాద్, జనవరి 24, తాజాగా 16 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఇలా ఐఏఎస్ కన్‌ఫర్మ్ అయి న వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారని, అయినా.. ఇటు రాష్ట్ర స్థాయిలో పెద్దల ఆశీస్సులు అందుకుంటూ.. ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా అనర్హులకు ఐఏఎస్ హోదా ఇచ్చారంటూ.. అటు రెవెన్యూ శాఖ అధికారుల్లోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తంకావడం గమనార్హం.

× గతంలో రిటైర్డ్‌మెంట్ (60 ఏండ్లు)కు 5 ఏండ్ల కన్నా ముందు ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేయరాదనే నిబంధన ఉండేది. తరువాత దానిని మూడేండ్లకు తగ్గించారు. అయితే తాజాగా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేసిన జాబితాలో ఇద్దరు అధికారుల పుట్టిన సంవత్సరం 1966 జూన్‌గా ఉంది. అంటే మరో ఆరు నెలల్లో వారు రిటైర్డ్ అవుతారు. మరి వారికి ఎలా వచ్చిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

× ఏసీబీ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలు ఎదుర్కొంటున్న అధికారులకు ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి.

అయితే తాజాగా కన్‌ఫర్మ్ చేసిన జాబితాలో ఒక అధికారి.. గతంలో ఒక మంత్రి వద్ద పనిచేశాడని, ఆయనపై ఈడీ కేసు నమోద య్యి, విచారణ ఎదుర్కొంటున్నారు. మరి ఆయనకు ఎలా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేశారనేది కేంద్ర డీవోపీటీ అధికారులకే తెలియాలి. ఇందులో 'రెడ్డి' ఫార్ములా ప్రయోగించారని, అందుకే రాష్ట్రం నుంచి ఆయన పేరు ఢిల్లీకి వెళ్లిందని, అక్కడ కూడా మేనేజ్ చేయడంతో కేసుల విషయాలను పట్టించు కోకుండా ఐఏఎస్ కన్‌ఫర్మ్ అయ్యిందనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. పైగా తాజాగా వరంగల్ జిల్లాకు చెందిన ఒక అధికారి ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. వాస్తవానికి ఆ అధికారి పేరు కూడా ఈ జాబితాలో ఉండేందుకు ప్రయత్నించారని.. అయితే ఏబీసీ కేసు ఉండటంతో.. ఆయన పేరును పక్కనపెట్టారని చర్చ జరుగుతోంది. మరి అలాంటప్పుడు ఈడీ కేసు ఉన్న అధికారికి ఐఏఎస్ కన్‌ఫర్మ్ ఎలా చేస్తారంటూ రెవెన్యూ అధికారులే ప్రశ్నిస్తున్నారు.

× వాస్తవానికి ప్రతియేటా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేయాలంటే.. సీనియారిటీ లిస్ట్‌ను తయారు చేయాల్సి ఉంటుంది. ఇందుకు నోటిఫికేషన్ ఇవ్వాలి. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫైల్ చేయాలి. వాటికి క్లారిఫి కేషన్ తీసుకోవాలి. కానీ ఈ సందర్భంలో మాత్రం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలే దు. జాబితా తయారు చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మా త్రం కేంద్రానికి అధికారుల జాబితా వెళ్లింది. వారికే గుడ్డిగా ఐఏఎస్ కన్‌ఫర్మ్‌చేస్తూ.. ఉత్తర్వులు వెలువ డ్డాయి. అంటే తెరవెనుక మతలబు ఏం జరిగి ఉంటుందో ఊహించు కోవచ్చు.

× వాస్తవానికి 1995లో గ్రూప్ 2ఏ కింద (ఏపీపీఎస్‌సీ) డిప్యూటీ తాసీల్దారులు (నాన్ గెజిటెడ్)గా కొందరు ఉద్యోగంలో చేరారు. నిబంధనల ప్రకారం గ్రూప్- 2ఏ క్యాడర్ అధికారులకు ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేయకూడదు. కానీ ప్రస్తుతం ఐఏఎస్ కన్‌ఫర్మ్ అయినవారిలో పలువురు అధికారులు గ్రూప్-2ఏ అధికారు లే ఉన్నారు. ఇదెలా సాధ్యం.

× తెలంగాణ ఏర్పడిన తరువాత గ్రూప్-1 పరీక్షలు నిర్వహించనందున గతంలో గ్రూప్-2ఏ అధికారులుగా జాయిన్ అయిన వారికి ఐఏఎస్ కన్‌ఫర్మేషన్ కోసం పంపించామని కొందరు సీనియర్ అధికారులు అనడాన్ని రెవెన్యూ అధికారులు ఎత్తిచూపుతున్నారు.

× పలువురు అనర్హులకు, నిబంధనలను పక్కనపెట్టి, లోపాయికారీగా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేశారంటూ మనీష్‌తివారీ అనే సుప్రీంకోర్టు న్యాయవాది తాజాగా యూపీఎస్‌ఈకి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం.. డిప్యూటీ కలెక్టర్‌గా ఏ తేదీన జాయిన్ అయ్యారనేది పట్టించుకోకుండా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేశారు. ఉదాహరణగా.. ఒక అధికారి 15.2.2017 నాడు అడ్‌హాక్ పద్ధతిలో డిప్యూటీ కలెక్టర్‌గా జాయిన్ అయ్యారు. అయితే ప్రస్తుతం ఐఏఎస్ కన్‌ఫర్మ్ కోసం సదరు అధికారి జాయినింగ్ తేదీని 1.8.2014 గా చూపెట్టారు. అలాగే మరో అధికారి డిప్యూటీ కలెక్టర్‌గా 12.7.2016 నాడు జాయిన్ అయితే.. 2.6.2014గా చూపెట్టారంటూ న్యాయవాది చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

× పైగా 2014 నుంచి డిప్యూటీ కలెక్టర్ల సీనియారిటీ జాబితాలను తయారు చేయలేదని, ఈ విషయంలో అనేక వివాదాలపై హైకోర్టులోనూ కేసులున్నాయని న్యాయవాది ఫిర్యాదు చేశారు.

× సీసీఎల్ఏ మెమో నెం.సీసీఎల్ఏ-ఎస్ఈఆర్/డీసీఎస్ఎం/04/2024, తేది 6.11.2025 ప్రకారం.. డిప్యూటీ కలెక్టర్ల ప్రమోషన్ ప్యానళ్లను తయారుచేస్తున్నామని, సీనియారిని జాబితా సిద్ధం చేయాల్సి ఉందని తెలిపారు. కానీ ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేస్తూ.. జాబితా వచ్చేసింది. మతలబు ఏమిటి?

× వీటన్నింటిపైనా విచారణ చేయాలని, కన్‌ఫర్మ్‌చేసిన అధికారుల జన్మతేదీ, అపాయింట్‌మెంట్ తేదీ, డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి చెందిన తేదీ, సీనియారిటీ జాబితాలను పరిశీలించాలని సదరు న్యాయవాది ఫిర్యాదు చేశారు.

2022 నుంచి 2024 సంవత్సరాలకు సంబంధించి మొత్తం 16 మంది తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ అధికారులకు (రెవెన్యూ శాఖ) ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేస్తూ ఈనెల 21న కేంద్ర ప్రభుత్వం (డీవోపీటీ) ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో 2022 సంవత్సరానికి సంబంధించి మొత్తం 11 మంది అధికారులు, 2023 సంవత్సరానికి సంబంధించి ముగ్గురు, 2024కు సంబంధించి ఇద్దరు.. మొత్తం 16 మంది అధికారులకు ఐఏఎస్ హోదా ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ జాబితా రిలీజ్ అవుతుండగానే ఒక్కసారిగా విమర్శలు మొదలయ్యాయి.పూర్తిగా నిబంధనలు పక్కనపెట్టి.. తమ అనుకున్నవారి జాబితాను కేంద్రానికి పంపించారని, దీనిపై కేంద్రం విచారించకుండానే జాబితాను అమోదించి.. ఐఏఎస్ హోదా ప్రకటించినట్టుగా రెవెన్యూ ఉద్యోగులే గగ్గోలు పెడుతున్నారు. మొత్తానికి ప్రభుత్వంలో ఉన్న పెద్దవాళ్ల ఆశీస్సులతోనే ఇలా జరిగిందని.. అనర్హులకే అందలమెక్కించారని విమర్శలు వస్తున్నాయి

# మహానగర్ విస్తరణకు ఆర్థిక కష్టాలు

హైదరాబాద్, జనవరి 24 హైదరాబాద్ మహానగర విస్తరణ జలమండలికి కొత్తగా ఆర్థిక కష్టాలు తెచ్చిపెడుతోంది. ఇప్పటికే ప్రతి నెలా రూ.130కోట్ల లోటుతో నడుస్తున్న జలమండలికి కొత్త ప్రాంతాలను తీసుకురావడంతో ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటి వరకు జలమండలి పరిధి అధికారికంగా 1450.2 చదరపు కిలోమీటర్లు. తాజా విస్తరణతో 2,053.2 చదరపు కిలోమీటర్లు కానుంది. విలీనమైన ప్రాంతాల్లో భారీ సంఖ్యలో కొత్త నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. సిబ్బందిని అదనంగా నియమించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జలమండలికి భారీగా నిధులు అవసరం కానున్నాయి. కొత్తగా విలీనమవుతున్న ప్రాంతాల్లో పటిష్టమైన తాగునీరు, మురుగునీటి వ్యవస్థల ఏర్పాటుకు ప్రభుత్వమే ప్రత్యేకంగా నిధులు అందించాలిహైదరాబాద్ నగరంలో పెరుగుతున్న మౌలిక సదుపాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్టు ప్రకటించిన ప్రభుత్వం.. అదే తరహాలో ప్రజాసమస్యలపై ఫోకస్ పెట్టేందుకు, హైదరాబాద్‌ను మరింత గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు సిద్ధమైంది. జీహెచ్ఎంసీ 300 వార్డులుగా విస్తరించినట్టు ప్రభుత్వం తెలిపింది. ఇప్పుడు అదే తరహాలో జలమండలిని విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు అధికారులు తెలిపారు. ప్రతి ప్రాంతంలోనూ సమస్యలను సూక్ష్మ స్థాయిలో గుర్తించి పరిష్కరించాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అధికారులు అంటున్నారు. జలమండలిని విస్తరణ ద్వారా తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నదే తమ లక్ష్యమంటున్నారు.నగరంలో 9వేల కిలో మీటర్ల రోడ్లలో 5వేల కిలో మీటర్ల ప్రధాన రోడ్లుండగా, దాదాపు 10వేల కిలో మీటర్ల మేర వర్షం నీటి డ్రైన్లు అవసరం ఉంది. కానీ గ్రేటర్‌లో వెయ్యి కిలో మీటర్లే వర్షం నీటి డ్రైన్‌లు ఉన్నాయి. అయితే రోజురోజుకూ కబ్జాలు పెరగడం.. మరో వైపు రోడ్లను విస్తరిస్తున్న క్రమంలో డ్రెయిన్ వాటర్ లైన్లు కనిపించకుండా పోతున్నాయి. ఇక అభివృద్ధి పేరుతో అపార్ట్‌మెంట్లు, కాంప్లెక్స్‌లు, మల్టీప్లెక్స్‌లు షాపింగ్ మాల్స్ ఇలా తదితర వాణిజ్య వ్యాపార భవంతులు వెలుస్తుండటంతో చినుకు పడితే సిటీ రోడ్లన్నీ చెరువులుగా తలపిస్తున్నాయి. కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయి. వీటన్నిటినీ కట్టడి చేసేందుకు ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దించింది. హైడ్రాకు వస్తున్న సత్ఫలితాలతో జలమండలి, జీహెచ్ఎంసీ విస్తరణను వేగవంతం చేసింది.కబ్జాదారుల నుంచి నగరాన్ని కాపాడి రాబోయే తరాల వారికి మంచి వాతావరణం, అభివృద్ధితోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం హైడ్రాను 2024, జూన్ 18న ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తక్కువ సమయంలోనే దేశంలో ఏ సంస్థకు ఇంతలా ప్రచారం కాలేదని మేధావులు, రాజకీయ నాయకులు, పండితులు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. హైడ్రా పనితీరుతో ప్రతి ఒక్కరిలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చింది.ఇప్పుడు పార్కులు, నాలాలు, చెరువులకు కబ్జా చేయాలన్నా, అక్రమ నిర్మాణాలు చేపట్టాలన్నా వణుకు పుట్టించారు. అయితే హైడ్రా ఏర్పాటు చేయకముందే కాంగ్రెస్ ప్రభుత్వంలో జీహెచ్ఎంసీని మూడు మహానగర పాలక సంస్థలుగా చేయాలనే ఆలోచన ఉన్నదని విశ్వసనీయ సమాచారం. ఇందులో భాగంగానే మహానగర పాలక సంస్థలుగా విభజించే దిశగా ప్రక్రియ వేగం పుంజుకుంది. అధికారికంగా మూడు కార్పొరేషన్లుగా ప్రకటించకపోయినా, ఆ దిశగా అడుగులు వేస్తోంది. వచ్చే నెల 10వరకు ప్రస్తుత పాలక మండలి పదవీకాలం ఉండటంతో అప్పటిలోపు సిబ్బంది, ఇతరాత్ర విభజన ప్రక్రియను పూర్తి చేయాలనే స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం అందడంతో దానికి అనుగుణంగా అధికార యంత్రాంగం చర్యలను వేగవంతం చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలోకి 20 పురపాలికలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు కలిపి మొత్తం 27 పట్టణ స్థానిక సంస్థలను (యూఎల్‌బీలు) విలీనం చేయడంతో హైదరాబాద్ పురపాలనలో ప్రభుత్వం నగర పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ 300 కార్పొరేషన్లు, 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుంచి 2,053 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించిందని ప్రచారం జోరందుకుంది.ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించిన హైడ్రా తరహాలోనే జీహెచ్ఎంసీని విస్తరించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మూడు కార్పొరేషన్లుగా విభజించేందుకు అంతా సిద్ధమవుతోంది. అందులో భాగంగానే ఉన్నతా ధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బందిని మూడు కార్పొరే షన్‌లకు విభజన ప్రక్రియను వేగవంతం చేశారు. ఇప్పటికే జోన్లకు జోనల్ కమిషనర్లను నియమించిన ప్రభుత్వం, 60 సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్లు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయా జోన్‌లకు పరిపాలన, ఆర్థిక, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాలకు అధికారులు, సిబ్బంది బదిలీలు చేస్తున్నారు.హైడ్రా, జీహెచ్ఎంసీ తరహాలోనే జలమండలిని విస్తరిస్తున్నారు. జోన్లు, సర్కిళ్లు, సబ్ డివిజన్లు, వార్డులుగా సెక్షన్లగా విస్తరిస్తున్నారు. 12 జోన్లు, 60 సర్కిళ్లుగా విస్తరించే అవకాశముంది. 1450.2చ.కి.మీ. నుంచి 2,053.2చ.కి.మీ వరకు సేవలను అందిం చనున్నారు. తాగునీటి నల్లా కనెక్షన్లు 14,43,136, 9055.29 కి.మీ మురుగు నీటి పైపులైన్స్, 4,80,269 మాన్‌హోళ్లుండగా ప్రస్తుతం 583 ఏంజీడీల తాగునీరు సరఫరా చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించిన అనంతరం నివేదిక తయారు చేయనున్నారు. విస్తరణలో భాగంగా ఐదు జోన్ల(సర్కిల్)కు అదనంగా కొత్తగా ఏడు జోన్లను ఏర్పాటు చేశారు.59 సర్కిల్స్ (సబ్‌డివిజన్) ఉండగా కొత్తగా మరొకటి ఏర్పాటు చేశారు. 192 వార్డులు (సెక్షన్) ఉండగా అదనంగా మరో 108 ఏర్పాటు చేశారు. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల వరకు ఉన్న పరిధిని ప్రస్తుతం ఓఆర్ఆర్ వెలుపల కూడా విస్తరించారు.

జోనల్ అధికారులుగా చీఫ్ జనరల్ మేనేజర్లు(సీజీఎం) బాధ్యతలు చేపట్టనున్నారు. జోన్ పరిధిలో నాలుగు నుంచి ఆరు సర్కిళ్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిసింది. జోనల్ కార్యాలయంలో ఇద్దరు చొప్పున జనరల్ మేనేజర్లు (జీఏంలు) ఉంటారు. ఒక్కో జీఎం రెండు నుంచి మూడు సర్కిళ్లను పర్యవేక్షిస్తారు. సర్కిళ్లలో సర్కిల్ అధికారిగా డిప్యూటీ జనరల్ మేనేజర్లు (డీజీఏంలు) బాధ్యతలు చేపట్టనున్నారు. వారు నాలుగు నుంచి ఐదు వార్డులను పర్యవేక్షించనున్నారు. వార్డు ఆఫీసర్లుగా మేనేజర్లు బాధ్యతలు తీసుకోనున్నారు.లేకపోతే ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదని ఉన్నతాధికారులు అభిప్రాయ పడుతున్నారు.

# టీ హబ్ లో 39 సర్కారీ కార్యాలయాలు

హైదరాబాద్, జనవరి 24 ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుంచి సొంత బిల్డింగుల్లోకి మార్చాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. ప్రజాధనాన్ని ఆదా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 39 కార్యాలయాలు, విద్యుత్, కాలుష్య నియంత్రణ మండలి, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, ఇతర శాఖల కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోకి తరలనున్నాయి. టీ-హబ్, గృహకల్ప వంటి చోట్ల వీటికి ప్రత్యేక భవనాలను కేటాయించారు. అద్దెల భారం నుంచి తప్పించుకునేందుకే ప్రభత్వం ఈ నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ప్రభుత్వం అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను సొంత బిల్డింగుల్లోకి మార్చాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. పొదుపు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు బిల్డింగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటం వల్ల వాటికి భారీ మొత్తంలో అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. ఇలా అద్దెల రూపంలో వృథా అవుతున్న ప్రజాధనాన్ని ఆదా చేయాలంటూ హైదరాబాద్ నగరంలోని చీఫ్ ఇంజినీర్ (ఆర్ అండ్ బీ) సమర్పించిన నివేదిక ఆధారంగా సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.ఈక్రమంలోనే జీహెచ్ఎంసీ పరిధిలో ప్రైవేటు భవనాల్లో ఉన్న 39 ఆఫీసులను ప్రభుత్వ బిల్డింగుల్లోకి తరలించాలంటూ సీఎస్ రామకృష్ణారావు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ జాబితాలో ఐటీ, పర్యావరణం, రవాణా, రెవెన్యూ, అటవీ, యువజన సర్వీసులు, పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ, మైనారిటీ వెల్ఫేర్ వంటి కార్యాలయాలు ఉన్నాయి. వీటిని అద్దె భవనాల నుంచి ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నారు.ఇదిలా ఉంటే.. బైరామల్‌గూడ, బోవరంపేట, హయత్‌నగర్ ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ ఆఫీసులతో పాటుగా.. రామచంద్రాపురంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ ఆఫీస్, ల్యాబ్‌లను.. ఎర్రమంజిల్‌లోని పాత ఆర్అండ్‌బీ ఆఫీసు బిల్డింగ్, మొజాంజాహి మార్కెట్‌లోని తుల్జా గూడా కాంప్లెక్స్‌లోకి మారుస్తున్నారు. వీటితో పాటు బర్కత్‌పురాలో ఉన్న తెలంగాణ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ ఆఫీసును కూడా.. కూడా మొజాంజాహి మార్కెట్, హౌసింగ్ బోర్డు కాంప్లెక్స్‌లో కేటాయించిన భవనంలోకి మార్చనున్నారు.ప్రైవేటు భవనాల నుంచి ఖాళీ చేయిస్తున్న ప్రభుత్వ ఆఫీసుల్లో ఎక్కువ శాతం కార్యాలయాలను.. తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన ఖాళీ భవనాల్లో సర్దుబాటు చేస్తున్నారు. వీటితో పాటు.. ఆర్థిక శాఖ పరిధిలోకి వచ్చే.. ఆర్థిక అసిస్టెంట్ పెన్షన్ పేమెంట్ ఆఫీసుల అడ్రెస్‌లు కూడా మారనున్నాయి.ప్రస్తుతం మోతీగల్లీ, నారాయణగూడ, తార్నాక, చాంద్రాయణగుట్ట వంటి వేర్వేరు ప్రాంతాల్లో అద్దె భవనాల్లో ఉన్న పెన్షన్ పేమెంట్ ఆఫీసులన్నింటినీ.. నాంపల్లి ప్రాంతానికి మార్చనున్నారు. ఈ ఏరియాలోని గాంధీ భవన్ పక్కన ఉన్న 'గృహకల్ప' కాంప్లెక్స్‌లోకి ఈ పెన్షన్ పేమెంట్ కార్యాలయాలను తరలించనున్నారు. వీటితో పాటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన నాంపల్లిలో ఉన్న కార్యాలయాన్ని బషీర్‌బాగ్, షక్కర్ భవన్ బిల్డింగ్‌లోకి మారుస్తున్నారు.ఇదిలా ఉంటే ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే రిజిస్ట్రేషన్ శాఖ ఆఫీకసులను కూడా అద్దె భవనాల నుంచి సొంత బిల్డింగుల్లోకి మారుస్తున్నారు. నార్సింగి, వట్టినాగులపల్లిలో ఉన్న గండిపేట, శేరిలింగంపల్లిసబ్ రిజిస్ట్రార్ ఆఫీసులతో పాటుగా రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులను.. రాయదుర్గం పన్మక్తలోని టీ-హబ్ భవనంలోకి తరలించనున్నారు.ఇక కుకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును కేపీహెచ్‌బీ ఫేజ్-1లోని కమర్షియల్ కాంప్లెక్స్‌లోకి మార్చబోతున్నారు. దీంతో పాటుగా బాలానగర్, ఎస్ఆర్ నగర్ ఏరియాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను వెంగళరావు నగర్‌లోని మెడికల్ డిపార్ట్‌మెంట్ క్వార్టర్స్‌కు తరలిస్తున్నారు. వీటితొ? పాటు ప్రస్తుతం ఐటీ శాఖకు చెందిన ఫైబర్ నెట్ కార్యాలయాన్ని హైటెక్ సిటీలోని నాక్ క్యాంపస్‌కు తరలించనున్నారు.

# తెలంగాణలో వీధి కుక్కల హననం..

# పోలీసులకు ఫిర్యాదుల వెల్లువ!

హైదరాబాద్, జనవరి 24 తెలంగాణలో కొన్ని రోజులు వీధికుక్కల అంశం వార్తల్లో నిలుస్తోంది. పంచాయతీ ఎన్నికల సమయంలో బరిలో నిలిచిన అభ్యర్థులు తమను ఎన్నికల్లో గెలిపిస్తే కుక్కలు, కోతులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు ముగిసిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు కొందరు కోతులను పట్టేవారిని పిలిపించి వాటిని పట్టించి అటవుల్లో విదిలేస్తున్నారు. ఇక కొందరు గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కలకు విషం పెట్టి చంపేస్తున్నారు. దీనిపై ఇటీవలే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణుదేశాయ్, టీవీ యాంకర్, నటి రష్మీ ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నీరు పెట్టుకున్నారు. ఈ క్రమంలో జంతు సంరక్షణ సంస్థలు గ్రామ పంచాయతీ నాయకులపై ఆరోపణలు చేశాయి. పోలీసులు ఫిర్యాదులు చేస్తున్నారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీసు స్టేషన్ పరిధిలో భవానీపేట, పాల్వంచ, ఫరీద్‌పేట్ గ్రామాల్లో 244 కుక్కలు చంపినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు స్టేట్ యానిమల్ ఫౌండేషన్ నుంచి ఏ.గౌతమ్ జనవరి 12న ఫిర్యాదు చేశారు. దీంతో పశు వైద్యులు పోస్ట్‌మార్టం చేసి శాంపిల్స్ ల్యాబ్‌కు పంపారు. సర్పంచుల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు.హనుమకొండ జిల్లా శాయంపేట మండలం శాయంపేట, ఆరేపల్లి గ్రామాల్లో 110 కుక్కల మరణాలకు కారణమని తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సర్పంచులు, కార్యదర్శులు ఈ చర్యకు ఒడిగట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదుదారు గౌతమ్ ప్రకారం, స్థానికుల సహకారంతో ఇంజెక్షన్లు ఇచ్చి చంపారు. ఫోరెన్సిక్ రిపోర్టుల అంచనా వేస్తున్నారు.

ధర్మపురి మున్సిపాలిటీలో 40 కుక్కలు ఇంజెక్షన్లతో చంపబడ్డాయని ఫిర్యాదు అందింది. మున్సిపల్ సిబ్బంది పనే అనే ఆరోపణలు ఉన్నాయి. యాచారం గ్రామంలో వందల మంది కుక్కలను ట్రాక్టర్‌లో తరలి పూడ్చారు. ఆంధ్ర నుంచి వచ్చిన వ్యక్తులు పని చేశారని స్థానికులు చెబుతున్నారు.

రెండు కేసుల్లోనూ విచారణ లేగా ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారుఆరేపల్లి సర్పంచ్ కుమారుడు రాజు మాట్లాడుతూ తాము పిచ్చి కుక్కలు మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని తెలిపాడు. వాటి వ్యాధులు (చర్మ రోగాలు, ఎలర్జీ) పిల్లలు, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నాడు. ఎన్నికల వాగ్దానాల ప్రకారం చర్య తీసుకున్నామని ఒప్పుకున్నాడు.

స్థానికుడు విజయ్ గ్రామస్తుల మద్దతుతో ఈ చర్య అవసరమని సమర్థించాడు. రోగ వ్యాప్తి ఆంక్షలు పెరిగాయని చెప్పారు.కేసులు బీఎన్ఎస్ సెక్షన్ 325, జంతు క్రూరత్వ నిరోధక చట్టం సెక్షన్ 11 కింద నమోదయ్యాయి. తెలంగాణలో 2022?2024 మధ్య కుక్క కాటు కేసులు 92,924 నుంచి 1,21,997కి పెరిగాయి. రేబీస్ మరణాలు లేకపోయినా, సమస్య తీవ్రమైంది. అయితే జంతు ప్రేమికులు చట్ట ఉల్లంఘనలకు శిక్ష పడాలని డిమాండ్ చేస్తున్నారు.

# అన్నమయ్య జిల్లాలో కొండచిలువల కలకలం

అన్నమయ్య పుంగనూరు మండలం మర్రిమాకులపల్లి గ్రామ సమీపంలోని ఓ మామిడి తోటలో రెండు భారీ కొండచిలువలు కలకలం రేపాయి. సుమారు 13 అడుగుల పొడవు ఉన్న ఈ కొండచిలువలను పశువులను మేపేందుకు వెళ్లిన గ్రామస్థులు గుర్తించారు. వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న బీట్ ఆఫీసర్ శోభనాద్రి నేతృత్వంలోని రెస్క్యూ బృందం అక్కడికి చేరుకుని మూడు గంటల పాటు శ్రమించి చాకచక్యంగా రెండు కొండచిలువలను పట్టుకుంది. అనంతరం వాటిని అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టినట్లు అధికారులు తెలిపారు.

# గంజాయి ముఠా దాడి: కారుతో కానిస్టేబుల్‌ను ఢీకొట్టి పరార్‌కు యత్నం!




నిజామాబాద్ జిల్లాలో గంజాయి తరలిస్తున్న ముఠా పోలీసులపై దాడికి పాల్పడింది. కారులో గంజాయి అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ సౌమ్య వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో గంజాయి ముఠా సభ్యులు ఆగకుండా కానిస్టేబుల్ సౌమ్యాను కారుతో ఢీకొట్టి అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో సౌమ్యకు తీవ్ర గాయాలు కావడంతో సహచర పోలీసులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోంది.ఘటనపై అప్రమత్తమైన పోలీసులు గంజాయి ముఠాను వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయి, వాహనం స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## విగ్రహాలు ఉండవు.. గంటలూ మోగవు..

## సమ్మక్క, సారలమ్మ కంటే ఆమెకే తొలి పూజ..


వరంగల్, జనవరి 24 దట్టమైన అడవి.. పక్కనే చిలకలగుట్ట.. చెంతనే జంపన్న వాగు.. అలాంటి చోట వెలిశారు సమ్మక్క, సారలమ్మ, జంపన్న, పగిడిద్దరాజు.. తాము వెలసిన ప్రాంతానికి మేడారం అని పేరు పెట్టుకున్నారు. ఏ ముహూర్తంలో అయితే ఆదివాసి దేవతామూర్తులు తమ ప్రాంతానికి మేడారం అని పేరు పెట్టుకున్నారో.. అప్పటినుంచి ఆ ప్రాంతం భక్తజనం గుడారంగా మారిపోయింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే జాతర కన్నుల పండువగా సాగుతూ ఉంటుంది. లక్షల మంది భక్తులు ఈ జాతరకు వస్తూ ఉంటారు. తద్వారా ఈ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా పేరు తెచ్చుకుంది.మేడారంలో సమ్మక్క, సారలమ్మ కు ప్రత్యేకంగా విగ్రహాలు ఉండవు. అక్కడ గంటలు కూడా మోగవు. వేదమంత్రాలు మచ్చుకు కూడా వినిపించవు. అక్కడ ఉన్నది కేవలం ప్రకృతి మాత్రమే. అ ప్రకృతిలోనే ఆ ఆదివాసి దేవతామూర్తులు కొలువై ఉన్నారు. వాస్తవానికి మేడారాన్ని చాలామంది ఒక జాతరలాగా భావిస్తుంటారు. ఉత్సవం లాగా పేర్కొంటారు. కానీ అక్కడ జరిగేది అంతకుమించి. ఒక రకంగా చెప్పాలంటే లక్షల మంది భక్తుల హృదయాలను కదిలిస్తుంది మేడారం. వారిలో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తుంది ఆ ఉత్సవం. అందువల్లే సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకోవడానికి ఎంతో దూరం నుంచి భక్తులు వస్తుంటారు. గద్దెల వద్ద బంగారాన్ని సమర్పించి తమ మొక్కలు. తీర్చుకుంటారు.

మేడారంలో ధీర వనితలుగా సమ్మక్క, సారలమ్మ రూపాంతరం చెందడం వెనుక అనేక కథలు ఉన్నాయి. ముఖ్యంగా కాకతీయ సేనలను ఎదిరించడంలో సమ్మక్క వీరత్వాన్ని ప్రదర్శించింది. తమ జాతి కోసం పోరాటాన్ని చేసింది. అందువల్లే ఆదివాసీలు సమ్మక్కను తమ ఇంటి ఆడబిడ్డగా కొలుస్తూ ఉంటారు. వీరత్వానికి సారలమ్మను ప్రతీకగా భావిస్తుంటారు. కాకతీయ సేనలకు వ్యతిరేకంగా సమ్మక్క కత్తి దూసింది. తమ ప్రాంత ప్రజలను కాపాడేందుకు వీర వనితగా అవతరించింది. కొలిచి మొక్కితే కోరికలు తీర్చే తల్లిగా సారలమ్మ రూపాంతరం చెందింది. ఇక సమ్మక్క సోదరి నాగులమ్మ కూడా ఇక్కడ విశేషమైన పూజలు అందుకుంటుంది. సమ్మక్క సోదరి నాగులమ్మ పగిడిద్దరాజును వివాహం చేసుకున్నట్టు ఇక్కడ గిరిజనులు చెబుతుంటారు.

కాకతీయులతో నాడు జరిగిన పోరాటంలో నాగులమ్మ వీరోచితంగా పోరాడింది. ఆ తర్వాత సంపెంగ వాగు (ఇప్పుడు జంపన్న వాగు) లో ఆమె వీరమరణం పొందారు. ఆమె జ్ఞాపకార్థం అక్కడ గద్దె నిర్మించారు. మేడారం జాతర సందర్భంగా తొలి పూజలను నాగులమ్మకే చేస్తారు. నాగులమ్మ గద్దె వద్ద పూజలు చేసిన వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్ముతుంటారు. అందువల్లే సంతానం లేని వాళ్ళు ఆ గడ్డి వద్ద విశిష్టమైన పూజలు చేస్తారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి.. సమ్మక్క, సారలమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు.

## గాలి జనార్ధన్ రెడ్డి ఇంటికి నిప్పు

## !శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు



బళ్లారి-బెళగల్లు రోడ్డులోని ఒక ప్రైవేట్ నివాస లేఅవుట్‌లో ఉన్న ఒక మోడల్ ఇంటికి నిప్పంటించారు, ఇది నగరంలో కొత్త ఉద్రిక్తతకు దారితీసింది. బళ్లారిలో బ్యానర్ సంబంధిత ఘర్షణ కొనసాగుతుండగానే తాజాగా ఈ ఘటన చోటు చేసుకున్నది.గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్ రెడ్డి మరియు ఆయన సన్నిహితుడు బి. శ్రీరాములు యాజమాన్యంలోని జి స్క్వేర్ లేఅవుట్ లోపల నిర్మించిన మోడల్ ఇంట్లో ఈ సంఘటన జరిగింది.కొనుగోలుదారులకు లేఅవుట్‌ను ప్రదర్శించడానికి నిర్మించిన ఆ నిర్మాణం ఆ సమయంలో ఖాళీగా ఉందని పోలీసులు తెలిపారు. మానవులకు ఎటువంటి గాయాలు కాలేదని నివేదించబడింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. కొంతమంది స్థానికులు నిర్మాణంలో మంటలు చెలరేగడం గమనించి బాధ్యులను పట్టుకోవడానికి ప్రయత్నించారు, కానీ అనుమానితులు పారిపోయారని వర్గాలు తెలిపాయి.ఈ సంఘటనపై మాజీ ఎమ్మెల్యే, జనార్ధన్ రెడ్డి సోదరుడు జి. సోమశేఖర్ రెడ్డి స్పందిస్తూ, ఈ దహనం వెనుక కాంగ్రెస్ కార్యకర్తల హస్తం ఉందని అన్నారు.జనవరి 1న జరిగిన ఘర్షణలో తమ కుటుంబానికి చెందిన ఆస్తులను తగలబెడతామని బెదిరింపులు వచ్చాయని ఆయన విలేకరులతో అన్నారు."అప్పుడు చెప్పినది ఇప్పుడు అమలు చేయబడింది. ఇది ఉద్దేశపూర్వకంగా బెదిరింపు చర్య" అని అతను చెప్పాడు.శ్రీ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ లేఅవుట్ దాదాపు 100 ఎకరాల్లో విస్తరించి ఉందని, ఈ మోడల్ హౌస్‌ను కేవలం ప్రదర్శన ప్రయోజనాల కోసమే నిర్మించారని అన్నారు."ఇది రాజకీయంగా ప్రేరేపించబడింది. వారు ళిఎమ్మెల్యే భరత్ రెడ్డిరి బహిరంగంగా దహనం చేస్తామని చెప్పారు మరియు ఈ సంఘటన దానిని రుజువు చేస్తుంది" అని ఆయన పునరుద్ఘాటించారు.అయితే, దర్యాప్తు కొనసాగుతున్నదని, ఈ దశలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని పోలీసులు హెచ్చరించారు.బళ్లారి పోలీసు సూపరింటెండెంట్ సుమన్ డి. పెన్నేకర్ ఈ సంఘటనను ధృవీకరించారు. "మా బృందం సంఘటనా స్థలాన్ని సందర్శించింది. ప్రస్తుతానికి ఏమీ స్పష్టంగా లేదు. మాకు ఇంకా ఫిర్యాదు అందలేదు" అని ఆమె ది హిందూతో అన్నారు .ఈ నెల ప్రారంభంలో భరత్ రెడ్డి మరియు జనార్దన్ రెడ్డి మద్దతుదారుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణ తర్వాత బళ్లారి రాజకీయంగా ఉద్రిక్తంగా ఉన్న సమయంలో ఈ దహనం జరిగింది. ఈ ఘర్షణలో ఒక కాంగ్రెస్ కార్యకర్త మరణించగా, అనేక మంది గాయపడ్డారు.

## కంటోన్మెంట్ ఏరియాలో మంచినీటి సరఫర మెరుగుపరచాలి

## బోర్డ్ సభ్యురాలు భానుక నర్మద




సికింద్రాబాద్ శనివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బ్రిగేడియర్ రాజీవ్, ప్రెసిడెంట్, కంటోన్మెంట్ సీఈవో అర్వింద్ కుమార్ దీవ్వేది, జాయింట్ సీఈవో ఆశిక్ హుస్సేన్, నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ హాజరయినారు. బోర్డు సమావేశంలో ప్రజలకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై నర్మద మల్లఖార్జున్ సుదీర్ఘంగా ప్రసంగించారు.

ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా కంటోన్మెంట్ భూముల పరిహారం కింద ఇప్పటికే రూ.303 కోట్ల రూపాయలు జమ కాగా, ఇంకా రూ.13 కోట్లు రావాల్సి ఉందని తెలిపారు. మిగిలిన ఈ రూ.13 కోట్ల నిధులతో కంటోన్మెంట్ పరిధిలోని 8 వార్డుల్లో పూర్తిగా పాడైపోయిన, దెబ్బతిన్న రోడ్లను వెంటనే నిర్మించాలని ఆమె కోరారు.

ఇటీవల ఆస్తి పన్నుల మదింపు సమయంలో పన్నులు 100 నుండి 200 శాతం వరకు పెంచడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల పన్నులను 15 నుండి 20 శాతం వరకు మాత్రమే పెంచి ప్రజలపై భారం పడకుండా చూడాలని బోర్డును కోరారు.

ఇటీవల జూబ్లీ బస్ స్టాండ్ ఆవరణలోని అటల్ బిహారీ వాజపేయి పార్క్ ప్రక్కన ఖాళీ స్థలంలో కొందరు బీద ప్రజలు దుకాణాలు ఏర్పాటు చేసుకోగా, ఆ స్థలం రక్షణ శాఖ అధీనంలోని కంటోన్మెంట్ బోర్డు స్థలం కావడంతో నిర్మాణాలను తొలగించడం జరిగింది. దీని వలన అనేక మంది బీద ప్రజలు రోడ్డున పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఈటెల రాజేందర్ స్పందించి నేషనల్ ఎస్టీ కమిషన్లో ఫిర్యాదు చేసి, కూల్చివేసిన స్థలంలోనే కంటోన్మెంట్ బోర్డు ద్వారా మళ్లీ నిర్మాణాలు చేపట్టి వారికి కేటాయించే విధంగా కృషి చేసినందుకు అక్కడ ఎంపి ఈటెల రాజేందర్కు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బానుక నర్మద మల్లిఖార్జున్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో తాగునీటి సరఫరా 3 నుండి 4 రోజులకు ఒకసారి మాత్రమే అందుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండాకాలం ప్రారంభమయ్యేలోపే పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితులు తప్పవని హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి నీటి సరఫరాను పెంచాలని కోరారు.

అదేవిధంగా హెచ్ఎండీయే ం ఆధ్వర్యంలో కంటోన్మెంట్లోని రామన్నకుంట (లేక్) సుందరీకరణ పనులు చేపట్టేందుకు ఒక నెలలోపు ఎన్వోసీ ఇవ్వాలని రక్షణ శాఖ అధికారులను కోరినట్లు తెలిపారు.అంతేకాకుండా, బానుక నర్మద మల్లిఖార్జున్ గారు శుభవార్త తెలియజేస్తూ రానున్న పక్షం రోజుల్లో రక్షణ మంత్రిత్వ శాఖ నుండి కంటోన్మెంట్కు గ్రాంట్ (నిధులు) మంజూరు కాబోతున్నాయని వెల్లడించారు.

# నేడు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం




1950 జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీన్ని స్ఫురణకు తెచ్చేలా.. ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా ఈ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని 2011 జనవరి 25 నుండి నిర్వహిస్తున్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవమును జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఈ రోజున ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా జాతీయ ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది.ఇది 2011 జనవరి 25 నుండి కమిషన్ ఫౌండేషన్ రోజును గుర్తించడానికి ప్రారంభమైంది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన భారత కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఈ చట్టం అమలుకు ఆమోదం లభించింది. 18 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు, ఎన్నికల రికార్డుల్లో పాల్గొనడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని, వారి నమోదు స్థాయి కొన్ని సందర్భాల్లో 20 నుంచి 25 శాతానికి తగ్గిపోవడంతో సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు, దేశవ్యాప్తంగా 8.5 లక్షల పోలింగ్ కేంద్రంలలో ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయస్సు వచ్చే అర్హతగల అన్ని ఓటర్లు గుర్తించడానికి తీవ్ర ప్రయత్నాలు చేపట్టాలని భారత ఎన్నికల కమిషను నిర్ణయించింది. ఇటువంటి అర్హత కలిగిన ఓటర్లు సమయానికి నమోదు చేసి ప్రతి సంవత్సరం జనవరి 25న వారి ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు అందచెయ్యాలని, ఈ చొరవ యువతకి సాధికారత, వారి బాధ్యతలను నిర్వర్తించటానికి స్ఫూర్తి ఇవ్వనుంది. భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత , ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం,జాతి, కులం, వర్గం,భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము అని అందరితో ప్రతిజ్ఞ చేయిస్తారు.

## సంసద్ సభ్యుల వేతనాలు..భత్యాలపై సంయుక్త కమిటీ

## - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



పెద్దపల్లి దేశవ్యాప్తంగా సంసద్ సభ్యుల వేతనాలు, భత్యాలు, పని పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన సంయుక్త కమిటీ సమావేశం బెంగళూరులో శనివారం జరిగింది. ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులపై రోజురోజుకు పెరుగుతున్న బాధ్యతలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాల్సిన అవసరం వంటి కీలక అంశాలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల గొంతుకగా పార్లమెంట్‌లో నిరంతరం పనిచేస్తున్న ఎంపీల దృష్ట్యా, వేతనాలు, భత్యాల వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతం గా రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే సందర్భంగా, తెలంగాణలో అతిపెద్ద పండుగ రాబోయే సమ్మక్క?సారలమ్మ జాతర నేపథ్యంలో పెద్దపల్లి మీదుగా అదనపు రైళ్లను ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందని, అలాగే రైల్వేకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు, ఇతర సమస్యలను అత్యంత సీరియస్‌గా పరిగణించి తక్షణమే పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ వంశీకృష్ణ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ పెండింగ్ సమస్యల వల్ల స్థానిక ప్రయాణికులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. గ్రామీణ, పారిశ్రామిక ప్రాంతాలైన పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ఎంపీగా వంశీకృష్ణ చేసిన సూచనలు కమిటీ సభ్యులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన ప్రస్తావించిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారని ఎంపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలి:

## ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు.చంద్రగిరి మండలం మిట్టపాలెం పంచాయతీలో స్వర్ణ ఆంధ్రా.... స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అందులో భాగంగా స్వచ్ఛ రథం ప్రారంభోత్సవం చేసి గ్రామస్తుల నుండి పొడి చెత్తను సేకరించి దానిని విలువ కట్టి అంతకు సరిపడా ఇంటి సరుకులను ఆయన చేతుల మీదగా వారికి అందించారు. స్వచ్ఛ రథం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా ఇంటికి కావలసిన చిన్నపాటి సరుకులు వస్తుండడంతో ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం"స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు."స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం అన్ని వర్గాల వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు తదితర విభాగాలలో అంకిత భావంతో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని .దానిలో భాగంగా చంద్రగిరి మండలం పరిధిలోని మిట్టపాలెం పంచాయతీ శ్రీనివాసమంగాపురంలో ప్రజలు అధికారులతో కలిసి మానవహారం చేసి వారి వద్ద ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలి

## తేగాడ స్కూల్ లో మంత్రి అనిత పర్యటన

అనకాపల్లి కశింకోట మండలం తేగాడ మోడల్ స్కూల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో హోం మంత్రి అనిత,జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నారు. తేగాడా పాఠశాలలో విద్యార్థులతో సరదాగా హోం మంత్రి అనిత ముట్టడించారు. విద్యార్థులు క్రీడా మైదానం కావాలని కోరగా, త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తరువాత తేగాడలో పారిశుద్ధ్య కార్మికులను మంత్రి సన్మానించారు.

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థినీలతో కలిసి కేక్ కట్ చేసారు.

విద్యార్థులకు కేక్ తినిపించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.

హోం మంత్రి మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఏ పని ప్రారంభించిన ఇంటి నుండే ప్రారంభం కావాలి. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో పాల్గొంటున్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను చూస్తే ఎంతో ముచ్చటేస్తుంది. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, విద్యార్థులకు అవగాహన కల్పించాలి. బాలికలు ధైర్యంగా ఉండాలి. కొంతమంది పిల్లలు సోషల్ మీడియాకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. చిన్న, చిన్న పొరపాట్లు వలన పిల్లల జీవితాలను నాశనం చేసుకోకండి. పిల్లలు మంచిగా చదువుకొని మహోన్నత స్థాయికి వెళ్ళాలి. పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలి. విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. విశాఖ,అనకాపల్లి,అరుకు ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉత్సవాలు జరుగుతాయి. స్థానిక కళాకారులకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.

# స్టార్ట్ ఎర్లీ గో స్లోలీ రీచ్ సేఫ్లీ

## సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్,



ఇంటికి క్షేమంగా చేరడమే 'అరైవ్ అలైవ్' లక్ష్యం మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్,

అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ గారు అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. "స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ ? రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే "అరైవ్ అలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ "అరైవ్ అలైవ్" కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.

బాలానగర్‌లో హెచ్‌ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన "అరైవ్ అలైవ్"లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే" మా లక్ష్యమన్నారు.

# నిసా కేంద్రంలో ఉద్యోగ నియామక పత్రాలు

## పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్




సికింద్రాబాద్ అవినీతికి, పైరవీలకు ఆస్కారం లేకుండా నేరుగా ఉత్తీర్ణతను బట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను ఇస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రోజ్ గార్ మేళా కార్యక్రమంలో భాగంగా హకీంపేట నిసా కేంద్రంలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు 2047 వికసిత భారత్ లక్ష్యంతో మోడీ ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. భారతదేశాన్ని గొప్ప శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని ఉద్యోగాలు సాధించిన వారు ఉద్యోగంతో పాటు దేశం కోసం ప్రజా సేవ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అత్యంత పారదర్శకతతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను అందిస్తూ సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా రాబోయే రోజులలో యువతకు అనేక అవకాశాలు రానున్నాయని అందరూ చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు



కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని రెండవ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నూతి చందు, మాజీ జెడ్పిటిసి నూతి వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున తీగలగుట్ట పల్లి గ్రామ మాజీ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య వారి అనుచరులు 200 మందితో కలసి నేడు మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమం వారి నివాసంలో జరిగింది. సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని మరి మోసపూరిత హామీలు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను పెంచాయన్నారు. వారి విధానాలు నచ్చక తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేవలం బి ఆర్ఎస్ పార్టీయేనని అందులో కరీంనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన గంగుల కమలాకర్ వెంటే పనిచేయడానికి సిద్ధపడి పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో రెండవ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నూతి చెందు ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట బిఆర్ఎస్ పార్టీ రెండవ డివిజన్ అభ్యర్థి నూతి చందు, మాజీ జెడ్పిటిసి నూతి వెంకటేష్, తీగలగుంటపల్లి మాజీ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ భూమయ్య, నాయకులు గుండేటి రవీందర్, సాగర్, చిరంజీవి, భాస్కర్ రెడ్డి, ఐలయ్య, రామ్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం



మార్కాపురం దోర్నాల, శ్రీశైలం ఘాట్ రోడ్డు లో ప్రమాదం జరిగింది. చింతల సమీపంలో అదుపు తప్పి బైకు కొండను ఢీకొట్టిన సంఘటనలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆంటోనీ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నేటి నుండి వాహనాల షో రూంల వద్ద వాహన శాశ్వత రిజిస్ట్రేషన్

## - రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



పెద్దపల్లి రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ లో శనివారం నుండి మరిన్ని సంస్కరణల అమలుకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. కొత్త గా వాహనం కొన్న వాహన దారుడు రిజిస్టేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి వెల్లాలిసిన అవసరం లేదని, ఎక్కడ వాహనం కొంటే అక్కడ షో రూమ్ ల వద్దనే వాహన శాశ్వత రిజిస్ట్రేషన్ చేయబడుతుంద ని జిల్లా అధికారులకు ఆదేశించిన్నట్లు పేర్కొన్నారు. వాహన శాఖలో అన్ని రకాల సేవలు ఆన్లైన్ లోనే చేసే విధంగా కార్యక్రమా లు కొనసాగుతున్నాయని, రా ష్ట్ర ప్రభుత్వం సారథిలో చేరడంతో దీని ద్వారా రవా ణా సేవలు సౌకర్యాలు ప్రజల కు మరింత చేరువ కానున్న ట్లు మంత్రి తెలిపారు. అలాగే రవాణా శాఖ ఈవి పాలసీ, స్క్రాప్ పాలసీ, తీసుకొచ్చింద ని, ప్రజలంతా సహకరించాల ని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బీఆర్ ఎస్ లో అసమ్మతి సెగలు..

## జనసేన పార్టీలో చేరిన చొప్పదండి నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు



చొప్పదండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి పనులు, తెలంగాణా రాష్ట్రంలోని ప్రముఖ ప్రసిద్ధ పుణ్య క్షేత్రం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 35 కోట్ల పైగా రూపాయల నిధులు తీసుకు రావడాన్ని చూసి తెలంగాణలో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడవాలని ,జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మొగిలిపాలెం రమేష్ (కొడిమ్యాల), రాష్ట యువ జన నాయకులు రవీందర్ రెడ్డి ,మాధవరెడ్డి నిర్వహించన సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు శివారెడ్డి చల్లా ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్



తాళ్ళూరి మరియు రాష్ట ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ గార్ల సమక్షంలో జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు, వారితో పాటు సినియర్ బీ ఆర్ ఎస్ నాయకులు తడగొండ నర్సింగ్ బాబు(జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్)కట్కూరి మల్లేశం (ఉదయ్ కట్కూరి ఫౌండేషన్ ఛైర్మన్ ), మాజీ ఉపసర్పంచ్ దర్మెందర్ వీరితో పాటు 50మంది నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరటం జరిగిందని తెఇపారు. ఈ కార్యక్రమలో జనసేన పార్టీ రాష్ట నాయకులు నల్ల సురేష్ రెడ్డి , బండి నరేష్ , విద్యార్థి నాయకులు పెంటాల మహేష్, రాష్ట , జిల్లా నాయకులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలో చేరిన మొగిలి పాలెం రమేష్ మాట్లాడుతూ టీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి సామాన్య కార్యకర్తగా ఉండి చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కు నిరంతరం వెన్నంటి ఉండి తన గెలుపు కొరకు కుటుంబ సభ్యుడిగా ఉన్నప్పటికీ తగిన గుర్తింపు ఇవ్వలేదని మనస్థాపం చెంది జనసేన అధినేత ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ సిద్ధాంతాలు చూసి జనసేన పార్టీలో తనతో పాటు 20 మంది వరకు చేరినట్లు తెలిపారు. తన లాగా ఇంకా ఎవరు బీ ఆర్ ఎస్ పార్టీలో ఎందరో గుర్తింపు లేక ఉన్నారని వారందరు జనసేన పార్టీ లో చేరి అభివృద్ధిలో బాగస్వాములు కావాలని తెలిపారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## పోలీస్ స్టేషన్, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు



విజయవాడ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం "జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర," కార్యక్రమం జరిగింది.

అన్ని పోలీస్ స్టేషన్లోను, ఏ.సి.పి. ఆఫీసుల్లోనూ, డి.సి.పి.ఆఫీసుల్లో, ఎస్.బి. సి.సి.ఆర్.బి. ఏ.ఆర్. ఆఫీసుల పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

సంపూర్ణ పారిశుద్ధ్యంపై అవగాహన పెంపొందించడం, నీటిపారుశుద్ధ్యం మరియు పరిశుభ్రత, మీ పరిసరాల్లో గల మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకొనుటకు తీసుకోవలసిన చర్యలు గురించి సిబ్బందికి తెలియపరచడం జరిగింది.



స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా తమతోపాటు, చుట్టుపక్కల వారికి కూడా సంపూర్ణ పారిశుద్ధ్యం కొరకు బహిరంగ మల మూత్ర విసర్జన నుండి విముక్తి కొరకు విధిగా గృహ మరియు సామూహిక మరుగుదొడ్లను వినియోగించడం, క్రమం తప్పకుండా సెప్టిక్ టాంక్ క్లీనింగ్ వంటి అంశాలపై అవగాహన పెంపొందించడంలో తమ వంతు కృషి చేస్తామని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

# విశాఖ ఉత్సవ్ ప్రారంభం

విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవ్ నేటి నుంచి ప్రారంభమైంది. సీ టూ స్కై అనే ప్రత్యేక కాన్సెప్ట్తో ఫిబ్రవరి 1 వరకు మొత్తం తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు సాగనున్నాయి. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరా జు జిల్లాల్లో ఒకేసారి వేడుకలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాఖ ఆర్కే బీచ్ను ప్రధాన వేదికగా ఎంపిక చేశారు. సముద్రతీరంలో ఏర్పాటు చేసిన భారీ స్టేజ్పై ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్ర మాలు జరగనున్నాయి. స్థానిక సంప్రదాయ కళలు, గిరిజన నృత్యాలు, జానపద ప్రదర్శనలు ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. విశాఖ ఉత్సవ్ లో భాగంగా హెలికాప్టర్ రైడ్స్, పారా గ్లైడింగ్, బోటింగ్ వంటి అడ్వెంచర్ స్పోర్ట్స్ను అందుబాటు లోకి తీసుకొచ్చారు. సముద్రం, కొండల మధ్య జరిగే ఈ అనుభవాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే అవకాశం ఉంది.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత.

రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమే.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

చిన్న చిన్న పొరపాట్లతో పెద్ద ప్రమాదాలు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం.

2 కె వాక థాన్ , ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత అని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో అరైవ్.. ఆ లైవ్.. అలర్ట్, రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2 కె వాక థాన్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం వేములవాడలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడం పై విద్యార్థుల డాన్స్ ప్రదర్శన ఆకట్టుకున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంతో జరిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శన ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసింది. 2కె వాక థాన్ ను ప్రభుత్వ విప్, చొప్పదండి ఎమ్మెల్యే, ఇన్చార్జి కలెక్టర్, ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా నుంచి కోర్టు కాంప్లెక్స్ వద్ద ఉన్న మైదానం వరకు ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు ర్యాలీగా తరలి వెళ్లారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రమాదాల నివారణకు ఆలోచన వచ్చిన వెంటనే వివిధ చర్యలను ఆచరణలో పెట్టిందని వెల్లడించారు. రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, దీంతో మీకు.. అలాగే రోడ్డుపై ప్రయాణించే మిగతా వాహనదారులు, రోడ్డు వెంట వెళ్లే వారి రక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన వివరించారు. మనిషి ప్రాణం చాలా విలువైనది అని పేర్కొన్నారు. ఒక రోడ్డు ప్రమాదంలో కుటుంబం పెద్ద మరణిస్తే బాధిత కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, ఆ ఇబ్బందులు వర్ణనాతీతం అని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారుల ఇబ్బంది పడుతున్నారని, వారితో కచ్చితంగా హెల్మెట్ ధరింపజేయాలని, ప్రమాదాల భారీ నుంచి రక్షించాలని సదుద్దేశంతో ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ చేపట్టిన నో హెల్మెట్.. నో పెట్రోల్ కార్యక్రమాన్ని అభినందించారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా హెల్మెట్ లేకుండా వచ్చే వారికి పెట్రోల్ పోయావద్దని పిలుపునిచ్చారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ఒకవేళ తాగితే వాహనాలపై ప్రయాణాలు చేయవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ అరైవ్.. ఆ లైవ్ కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేపట్టడాన్ని అభినందించారు.

### చిన్న చిన్న కారణాలతో ఎంతోమంది.

రాష్ట్రంలో చిన్న చిన్న కారణాలతో ఎంతోమంది రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని, వాటితో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఒక యుద్ధంలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో గత ఏడాది 12 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని, దేశంలో గత ఏడాది 1,70,000 మంది చనిపోయారని గుర్తు చేశారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎవరు రోడ్డు ప్రమాదాలలో బాధితులు కావద్దని ఆయన స్పష్టం చేశారు.

### వాహనదారులు ఈ అంశాలు పాటించాలి.

రోడ్డు పైకి వచ్చే ప్రతి వాహనదారుడు నో ఓవర్ స్పీడ్, నో డ్రంక్ అండ్ డ్రైవ్, నో హెల్మెట్, నో డ్రైవ్, నో ఫోన్, నో డ్రైవ్, నో ఓవర్ లోడ్ పాటించాలని ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ సూచించారు. ట్రాఫిక్ రూల్స్ మీకోసం.. మీ కుటుంబం కోసం పాటించాలని పిలుపునిచ్చారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలలో ఇబ్బంది పడేది ద్విచక్ర వాహనదారులు లే అని తెలిపారు. వారి సంరక్షణ కోసం నో హెల్మెట్.. నో పెట్రోల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నమని వివరించారు.

ఈనెల మొత్తం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే మండేపల్లి డ్రైవింగ్ స్కూల్ ఆవరణలో, వేములవాడలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, పి.ఆర్ శాఖలతో రోడ్ సేఫ్టీ మీటింగ్ లు పెడుతున్నామని, బ్లాక్ స్పాట్స్ గుర్తిస్తూ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2024 సంవత్సరంలో 292,2025 సంవత్సరంలో 262 ప్రమాదాలు జరిగాయని వెల్లడించారు. రోడ్ యాక్సిడెంట్ ఫ్రీగా జిల్లను చేద్దామని పేర్కొన్నారు. దీనిలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్ల వద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో బాధితులను గోల్డెన్ హవర్ (మొదటి గంటలో) ఆస్పత్రికి తరలించి, ప్రాణాలు కాపాడే వారికి రహవీర్ కింద 25 వేల ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొన్నారు.

### రోడ్ సేఫ్టీ అంటే లైఫ్ సేఫ్టీ..

రోడ్ సేఫ్టీ అంటే లైఫ్ సేఫ్టీ అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారానికి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. జిల్లాలో గత ఏడాది 317 యాక్సిడెంట్స్ జరగగా 82 మంది చనిపోయారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ముఖ్యంగా ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ అవుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడంతో తలకు దెబ్బ తగిలి బ్రెయిన్ డ్యామేజ్ అవుతుందని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, ట్రిపుల్ రైటింగ్ చేయవద్దని, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మీ భద్రత.. మీ బాధ్యత.. అందరి రక్షణాన్ని తెలిపారు.

### బోర్డర్ లో సైనికుల కంటే ఎక్కువ.

ప్రతి సంవత్సరం మన దేశంలో బోర్డర్ లో సైనికుల కంటే ఎక్కువ మంది చనిపోతున్నారని వేములవాడ ఏ ఎస్ పి రిత్విక్ సాయి తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు.. నియంత్రణపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక్కడ చూసిన విషయాలు ప్రతి ఒక్కరు తమ ఇంట్లో చర్చించాలని, రోడ్డు ప్రమాదాల నివారణలో పలు పంచుకోవాలని కోరారు.

ప్రమాదాలకు గురి అయిన వాహనాల ప్రదర్శన.

ఇటీవల రోడ్డు ప్రమాదాలలో గురి అయిన వాహనాలను ప్రదర్శనగా పెట్టారు. ఏ ఏ కారణాలతో రోడ్డు ప్రమాదాలు జరిగాయో వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాలతో వీదినపడిన కుటుంబ సభ్యులతో మాట్లాడించారు. ఈ సందర్భంగా అందరితో రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి రిత్విక్ సాయి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లను పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం తెలంగాణ స్పీకర్,గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** ఆడపిల్ల లేకుంటే సృష్టి లేదు, ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను ఎదగనిద్దాం ఆడపిల్లను చదివిద్దాంఆడపిల్ల దేశానికి గర్వ కారణం అన్నారు తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో మాట్లాడుతూ ఆడపిల్ల ఇంట్లో ఉంటే ఇంటికి ఎంతో అందంగా ఉంటుంది అన్నారు ఈనాటి పిల్లలే రేపటి పౌరులు ఆ పిల్లలే కాబోయే రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు సైంటిస్టులు కలెక్టర్లు ఎస్పీలు అనేక దాల్లో ఉండగలుగుతారు అన్నారు అదేవిధంగా ప్రతి ఆడపిల్లని రక్షించుకోవాలి వారి భవిష్యత్తుకి బంగారు బాటలు వేయాలి అంటూ ఆడపిల్లలకు మా ప్రభుత్వము అండగా ఉంటుంది అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లలకు కావలసినటువంటి అన్ని సదుపాయాలని చదువుకోవటానికి వారికి కావలసిన రక్షణ కావలసిన సదుపాయము మేం కల్పిస్తామని స్పీకర్ గారు అన్నారు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆడపిల్ల ఇంటికి వెలుగు లాంటిది అన్నారు ప్రతి ఆడపిల్ల నిర్భయంగా జీవించాలి జీవించే విధంగా తెలంగాణ ప్రభుత్వము అన్ని వసతులు కల్పిస్తుంది అన్నారు. పి ఎల్ పౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం ఆడపిల్ల దేశానికి గర్వ కారణం ఆడపిల్లలంటే అలుసా అన్నింటిలో ముందు ఉంటాము తెలుసా అని పిల్లలకు ధైర్యాన్నిచ్చే విధంగా మనమందరము ఆడపిల్లలకు సహాయ సహకారాలు అందించాలన్నారు అదేవిధంగా మగ పిల్లలతో సమానంగా ప్రతి ఆడపిల్లని సమానంగా చూడాలి అన్నారు వారికి కావలసినటువంటి సదుపాయాలు ప్రభుత్వము సహాయ సహకారాలు అందించాలన్నారు ప్రతి ప్రతి పాఠశాలలో ఆడపిల్లలకి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పిల్లలకు చదువుకునే సదుపాయాన్ని కల్పించాలన్నారు తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పిఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గొల్ల రాములు సుభాష్ సత్యనారాయణ డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ ఎన్ టి పి సి తదితరులు పాల్గొంచుకున్నారు.

## పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తి అరెస్టు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 24 :** మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మాయమాటలు చెప్పి మోసం చేసిన లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి రోడ్డుకు చెందిన చిక్రం సాయికిరణ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది.స్థానిక ఒక మహిళకు తన భర్తతో విడాకులు కావడంతో కొద్దిరోజులుగా ఇంట్లో ఉండటాన్ని గమనించిన నిందితుడు తనకు తరచూ ఫోన్ చేస్తూ మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని ప్రేమిస్తున్నానని శారీరకంగా వాడుకొని బాధితురాలు పెళ్లి చేసుకోవాలని కోరడంతో పెళ్లికి నిరాకరించగా వాయిదాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగింది.లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా మహిళల పట్ల బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఇబ్బందులకు గురిచేసిన ఎవరిని వదిలేది లేదు అని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ హెచ్చరించారు.

## విశ్వ గురు భారత్:హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 24:**విశ్వగురు స్థానంలో భారత దేశాన్ని నిలపాలనేదే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని భారత ప్రభత్వ హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని హకీంపేట్ లో గల నేషనల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటి అకాడమీ అథారిటిలో ఏర్పాటు చేసి రోజ్?గార్ మేళా కార్యక్రమం కింద నియమితులైన యువతకు నియామక పత్రాలను అందించే కార్యక్రమంలో ఎన్ఐఎస్ఎ డైరెక్టర్ డిపి.పరిహార్, డిప్యూటి డైరెక్టర్ అనీల్ దాము లతో కలిసి సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతర జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా సహాయ మంత్రి మాట్లాడుతూ ఈ వేదిక ఒక భరోసా, భవిష్యత్తులో ఉద్యోగం కల్పింస్తుందనడానికి ఏలాంటి సందేహం లేదన్నారు. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందని, నిరుద్యోగయువత కష్టపడి చదవి ఉద్యోగం సంపాదించాలని అన్నారు. ఉద్యోగ ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి అవినీతికి తావు లేదన్నారు.కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సూచనలు చేస్తూ, కేవలం జీతం కోసం కాకుండా దేశం, సమాజ సేవకు అంకితభావంతో పని చేయాలని బండి సంజయ్ కుమార్ కోరారు. “వికసిత భారత్ ఏ2047” లక్ష్యంతో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని, ఆ లక్ష్య సాధనలో కొత్త ఉద్యోగులు నిరంతర భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగమే సాంధించాలనే ధృక్పదంతో కాకుండా, ఉపాధి సృష్టికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రధాన మంత్రి సంకల్పానికి అనుగుణంగా, రోజ్?గార్ మేళా ఈ దృక్పథాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చే ముఖ్యమైన కార్యక్రమంగా నిలుస్తోందన్నారు.




దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో 61 వేల మంది కొత్తగా నియమితులైన ఉద్యోగులకు నియామక పత్రాలు అందించే ఉద్దేశంతో 18వ రోజ్?గార్ మేళాను నిర్వహించారు. హైదరాబాద్?లోని చీ×ూాలో మొత్తం 238 మంది అభ్యర్థులు నియామక పత్రాలు స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్?గా రోజ్?గార్ మేళాలను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా భారత ప్రభత్వ హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు.



# సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో రక్త రుగ్మతలకు చికిత్స




**ఖమ్మం ప్రతినిధి జనవరి 24 (ప్రజాబలం)**ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆరు సంవత్సరాల బాబు ప్రతినెల రక్తస్రావం అవుతూ ప్లేట్లెట్స్ పడిపోయి ఇబ్బంది పడుతున్న సమయంలో తల్లిదండ్రులు సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించగా అక్కడున్న వైద్య బృందం వెంటనే బోన్ మ్యారో పరీక్షలు నిర్వహించగా అప్లాస్టిక్ అనీమియ గా నిర్ధారించడం జరిగిందని దీనికి ఆల్లో జెనిక్ బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించాము. సంవత్సరం అయిన తర్వాత తన ఆరోగ్యం నిలకడగా ఉందని సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్ అశోక్ కుమార్ ( హేమాటలజీ బి.యం.టి ) ఖమ్మంలో జరిగిన యశోద మెడికల్ సెంటర్ సమావేశంలో తెలియజేశారు . హేమటాలజీ , బోన్ మరో ట్రాన్స్ ప్లాంట్ , లుకేమియా , లింఫోమా , మల్టీపుల్ మైలోమ , అప్లాస్టిక్ అనీమియా , తల సేమియా , సికిల్ సెల్ డిసెస్ వంటి రక్త రుగ్మతలకు పెద్దలకు , పిల్లలకు సమగ్ర చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు . ఇప్పటి వరకు 450 పైగా బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్లు విజయవంతం చేసామన్నారు . దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి హెమటాలజీ సేవలను అందించడమే లక్ష్యంగా యశోద హాస్పిటల్స్ ముందుకు సాగుతుందని తెలిపారు . ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ ప్రతినెల నాలుగో మంగళవారం హేమ అంకాలజీ డాక్టర్ అందుబాటులో ఉంటారని అన్నారు . సంపాదించాల్సిన నెంబర్ 7075172575 . ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ కుమార్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 24 :** మంచిర్యాల నియోజకవర్గంలో మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక హాల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ.పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి దాదాపు 200 వందల మంది కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు,వారిలందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ...1)రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా మంచిర్యాలలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ సిస్టమ్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నాం.2) గత 75 సంవత్సరాల కాలంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని పాలించిన 7 గురు ఎమ్మెల్యేలు చేయని అభివృద్ధి నీ నేను చేశానని అన్నారు..3) సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న కార్మిక కుటుంబాలకు రెండు నెలల్లో శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు..4) మంచిర్యాల నియోజకవర్గంలోని 282 పాఠశాలల్లో విద్య వ్యవస్థను ఆధునికరిస్తున్నాం.కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి కోసం 150 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించానని తెలిపారు..5) గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో త్రాగునీరు, సాగు నీటికి,మౌలిక సదుపాయాలకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు..6) మంచిర్యాల ఐబీ చౌరస్తా వద్ద 600 పడక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు..7) దండేపల్లి మరియు లక్షెట్టిపేట మండలాల్లోని మోదెల, ద్వారక, గుడి రేవు, గూడెం గ్రామాలలో 74.40 రూపాయలతో 4 మినీ లిఫ్ట్ నిర్మాణ పనులను అతిత్వరలో ప్రారంభిస్తామని చెప్పారు..8)రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా మంచిర్యాల నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేశామని చెప్పారు.9)ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని అన్నారు..10)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 సీట్లు సాధించి కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం. మంచిర్యాల నియోజకవర్గం ప్రజలందరికీ ,నా అన్నదమ్ములుకి అక్క చెల్లెలుకి ఏ ఆపద వచ్చినా మీ అందరికీ నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,వార్డు మెంబర్లు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# భారతరత్న కర్పూరి ఠాకూర్ నాయి సేవలు చిరస్మరణీయం

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్

### ఖమ్మంలో ఘనంగా బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు



**ఖమ్మం ప్రతినిధి జనవరి 24 (ప్రజాబలం)** ఖమ్మం నాయి బ్రాహ్మణ సమాజ ముద్దుబిడ్డ, భారతరత్న అవార్డు గ్రహీత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయి గారి సేవలు చిరస్మరణీయమైనవని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కొనియాడారు. ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు శనివారం ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పాల్గొని కర్పూరి ఠాకూర్ నాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కర్పూరి ఠాకూర్ తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంకితం చేశారని తెలిపారు. బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, సామాజిక గౌరవం కల్పించేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పేదల పాలిట నిజమైన ప్రజానాయకుడిగా కర్పూరి ఠాకూర్ నిలిచారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నాయి బ్రాహ్మణ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ గౌరవ సలహాదారులు దోమకొండ నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు తుపాకుల కృష్ణ, శ్రీపతి రామనాథం, ప్రచార కార్యదర్శి ఇల్లందుల కనకయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యుడు గరిడేపల్లి నవీన్, ఈసీ మెంబర్ మాదారపు బిక్షంతో పాటు కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో కర్పూరి ఠాకూర్ నాయి ఆశయాలను కొనసాగిస్తూ, సమాజ సేవలో ముందుండాలని ప్రతిజ్ఞ చేశారు. జై నాయి – జై జై నాయి. నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది




# పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ... ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్ పాండు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా**:సంగారెడ్డి/ గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అడిషనల్ ఆర్.పాండు అన్నారు,శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి ,స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు . ఈ నెల 30 వ తేదీ వరకు దరఖాస్తు లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు,ఉమ్మడి మెదక్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో ఁ౦ర్బఎఎషవతీఠ్రీవ. ఠ౯.ఱఅ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు,దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8 న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు, ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ ఆదరంగా ఎస్సీలకు 75 బీసీ లకు 15 ఎస్టీ లకు 10 శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు ఇందులో ఫిజికల్ హ్యాండీక్యాప్ అభ్యర్థులకు 5,మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 24 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేటలో పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్సై 2 రామయ్య తో పాటు ఏ ఎస్సై సుధాకర్ లను లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి ఎస్సై గోపతి సురేష్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని కానీ మనం చేసే పనితో విధులు నిర్వహించినచోట గుర్తింపు లభిస్తుంది అన్నారు ఇంతకాలం సుమారు రెండు సంవత్సరాలకు పైగా ఎస్సై2 గా విధులు నిర్వహించిన రామయ్య అదేవిధంగా ఏఎస్ఐ గా 10 నెలల పాటు విధులు చేపట్టిన సుధాకర్ చేసిన సేవలు మరువలేని అన్నారు విధుల్లో భాగంగా ఏ పని చెప్పినా కాదు అనకుండా క్రమశిక్షణతో అంకితభావంతో సిబ్బందితో మమేకమై వాళ్ళకు అప్పగించిన విధులను చేపట్టారని అందరూ వీరిద్దరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు అనంతరం ఇద్దరు ఉద్యోగులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్ జన్నారం ఎస్సై అనూష, ఏఎస్ఐ అన్వర్ హెడ్ కానిస్టేబుల్ కొట్టే తిరుపతి మురళి లింగారెడ్డి రాజేందర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్పూర ఠాకూర్ గారి జయంతి ఘనంగా నిర్వహించారు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల, ముదిమాణిక్యం, గ్రామంలో మండల అధ్యక్షుడు హరీష్ కుమార్, ఆధ్వర్యంలో కర్పూర ఠాకూర్, జయంతి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి రాజారామ్ నాయి, మండల అధ్యక్షుడు హరీష్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, మండల కోశాధికారి రాజు, మండల ముఖ్య సలహాదారులు రాదయ్య, విష్ణు, శివలింగం, మరియు వివిధ గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొనడం జరిగింది...

# సదరన్ ట్రావెల్స్ వార్షిక ఫ్లాగ్షిప్ సేల్ "హాలిడే మార్ట్"ప్రారంభం

## దేశీయ అంతర్జాతీయ టూర్లపై అదిరిపోయే ఆఫర్లు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ట్రావెల్ బ్రాండ్లలో ఒకటైన సదరన్ ట్రావెల్స్ తమ వార్షిక ఫ్లాగ్షిప్ సేల్ "హాలిడే మార్ట్"ను ప్రారంభించినట్లు ప్రకటించింది.

ఈ ప్రత్యేక ట్రావెల్ ఫెస్టివల్లో దేశీయ మరియు అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలపై అద్భుతమైన డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. జనవరి 24, 2026 నుంచి ప్రారంభం కానున్న ఈ హాలిడే మార్ట్ ద్వారా, భారతదేశం నలుమూలల నుంచి ప్రయాణికులు తమ కలల విహారయాత్రలను అత్యంత ఆకర్షణీయమైన ధరల్లో బుక్ చేసుకునే అవకాశం పొందనున్నారు. భారతదేశంలోని సుందరమైన పర్యాటక ప్రాంతాల నుంచి విదేశాల్లోని ప్రముఖ గమ్యస్థానాల వరకు, ప్రతి ప్రయాణికుడికి ఆకర్షణీయమైన ధరలతో హాలిడే మార్ట్ అందిస్తుంది. ఈ సందర్భంగా సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ మోహన్ అలపాటి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట ప్రవీణ్ కుమార్ అలపాటి మాట్లాడుతూ, "నాణ్యమైన ప్రయాణ అనుభవాలను ప్రతి భారతీయ కుటుంబానికి మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో హాలిడే మార్ట్ను రూపొందించాము. రూ.58,000/- వరకు డిస్కౌంట్లు, సౌకర్యవంతమైన చెల్లింపు విధానాలు, నాణ్యమైన ప్రమాణాలతో రూపొందించిన టూర్స్ ను ప్రణాళికలతో మా కస్టమర్లు పూర్తి నమ్మకంతో తమ కలల సెలవులను ప్లాన్ చేసుకోవచ్చు. దేశీయ, అంతర్జాతీయ మరియు ఆధ్యాత్మిక టూర్లలో హాలిడే మార్ట్కు విశేష స్పందన లభిస్తుందని ఆశిస్తున్నాము" అని తెలిపారు. హాలిడే మార్ట్ ప్రత్యేక ఆకర్షణలు: దేశీయ అంతర్జాతీయ హాలిడే ప్యాకేజీలపై రూ.58,000/- వరకు క్యాష్బ్యాక్ ప్రతి అంతర్జాతీయ టూర్పై ప్రత్యేక ఉచిత ఆఫర్లు ప్రముఖ గమ్య స్థానాలపై ఎర్లీ బర్డ్ ఆఫర్లు, పరిమిత కాలపు డీల్స్ సులభమైన మరియు సౌకర్యవంతమైన చెల్లింపుల కోసం ప్రత్యేక జువీ× సదుపాయాలు సదరన్ ట్రావెల్స్ అధికారిక వెబ్సైట్ మరియు బ్రాంచ్ల ద్వారా ముందస్తు బుకింగ్లకు ప్రత్యేక ప్రయోజనాలుఇటీవలి కాలంలో దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానాలకు డిమాండ్ గణనీయంగా పెరిగినట్లు సదరన్ ట్రావెల్స్ వెల్లడించింది. దేశీయంగా అయోధ్య, వారణాసి, కామాఖ్య వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు విశేష ఆదరణ పొందుతుండగా, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, కేరళ వంటి ప్రకృతి అందాలతో నిండిన ప్రాంతాలు పర్యాటకుల తొలి ఎంపికగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయంగా యూరప్, ఆస్ట్రేలియా, చైనా, అల్మాటీ, శ్రీలంక, వియత్నాం, దక్షిణాఫ్రికా వంటి గమ్యస్థానాలు ప్రయాణికులను ఆకర్షిస్తున్నాయి. హాలిడే మార్ట్ సమయంలో ప్రయాణికులు తమకు నచ్చిన ఏ టూర్ ప్యాకేజీ అయినా భారీ డిస్కౌంట్తో బుక్ చేసుకోవచ్చు. కేవలం రూ.5,000 టోకెన్ అమౌంట్ చెల్లించి బుకింగ్ను నిర్ధారించుకునే సౌకర్యం కల్పించబడింది.

ఈ మొత్తం ఎంపిక చేసిన టూర్ ప్యాకేజీలో సర్దుబాటు చేయబడుతుంది. ఈ సంవత్సరం సదరన్ ట్రావెల్స్ దేశీయ మరియు అంతర్జాతీయ గమ్యస్థానాల కోసం 2500కి పైగా గ్రూప్ మరియు కస్టమైజ్డ్ టూర్ ప్యాకేజీలను ప్రారంభించింది.

యూరప్, జపాన్ చెర్రీ బ్లాసమ్, ఆఫ్రికా, చైనా, ఆస్ట్రేలియా నుంచి దుబాయ్, అమెరికా, కెనడా, ఫార్ ఈస్ట్ ఆసియా వంటి మరెన్నో టూర్స్ అందుబాటులో ఉన్నాయి. దేశీయంగా రాజస్థాన్, కేరళ, అండమాన్, చార్ ధామ్, హిమాచల్, కాశ్మీర్, ఈశాన్య భారతం, తమిళనాడు, గుజరాత్ వంటి గమ్యస్థానాలు ఉన్నాయి. బడ్జెట్ ట్రావెల్ నుంచి ఫ్యామిలీ హాలిడేస్, హనీమూన్స్, వెల్నెస్ టూర్స్, అడ్వెంచర్ మరియు గ్రూప్ టూర్స్ వరకు ప్రతి ఒక్కరి అవసరానికి తగిన ప్యాకేజీలు హాలిడే మార్ట్లో లభ్యమవుతాయి. హాలిడే మార్ట్ అన్ని సదరన్ ట్రావెల్స్ బ్రాంచ్లలో మరియు ఆన్లైన్లో www.southerntravels.com ద్వారా అందుబాటులో ఉంది. సదరన్ ట్రావెల్స్ గురించి 1970లో స్థాపించబడింది మరియు న్యూ ఢిల్లీలో ప్రధాన కార్యాలయం ఉంది, సదరన్ ట్రావెల్స్ను భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తించింది.

దేశవ్యాప్తంగా ఐదు దశాబ్దాలకు పైగా నైపుణ్యం మరియు అనేక శాఖలతో, సదరన్ ట్రావెల్స్ వ్యక్తిగత సెలవులు, ఫిక్స్డ్ టూర్స్, ప్రోత్సాహక సెలవులు, ప్రత్యేక ఆసక్తి గల పర్యటనలు, వీసాలు మరియు టల్ బుకింగ్లతో సహా అనేక రకాల సేవలను అందిస్తోంది. దాని విస్తృతమైన ఆఫర్లతో పాటు, సదరన్ ట్రావెల్స్ న్యూఢిల్లీ, జైపూర్ మరియు విజయవాడలో 200 కంటే ఎక్కువ గదులతో టల్లను కలిగి ఉంది మరియు గౌరవనీయులైన భారత ప్రధానమంత్రిచే ఇటీవల ప్రారంభించబడిన వారణాసిలోని కాశీ టెంపుల్ కారిడార్లో ప్రతిష్టాత్మకమైన భీమశంకర్ అతిథి గృహాన్ని నిర్వహిస్తోంది. సదరన్ గ్రూప్ త్వరలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో "మ్యారియట్కు చెందిన కోర్ట్యార్డ్" భాగస్వామ్యంతో "176 గదుల లగ్జరీ టల్ను" ప్రారంభించనుంది. మరిన్ని వివరాలకు కాల్: 98480 23236

# చెన్నూర్ మున్సిపాలిటీకి స్వాగతం తోరణం మంత్రి గడ్డం వివేకానంద






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 24 :** చెన్నూర్ మున్సిపాలిటీ ప్రవేశ ప్రాంతం వద్ద స్వాగత తోరణం ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో చేపట్టిన ఖమాన నిర్మాణం,1 కోటి రూపాయల నగరాభివృద్ధి నిధులతో వివిధ వార్డులలో కల్వర్టుల నిర్మాణం,50 లక్షల రూపాయలతో పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...చెన్నూర్ పట్టణంలో దాదాపు 50 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని,50 లక్షల రూపాయలతో ఖమాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యార్థం స్మశాన వాటిక ఏర్పాటులో భాగంగా 1 ఎకరం విస్తీర్ణం గల భూమిని సేకరించి 1 కోటి 20 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రాంతాన్ని పార్క్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు చెన్నూర్ పట్టణంలో ఆర్ టి సి డిపో ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, పట్టణ ప్రజల కొరకు చెన్నూర్ నుండి హైదరాబాద్ కు బస్సు నడిపించడం జరుగుతుందని, ఉదయం 5 గంటలకు బస్సు ఏర్పాటు ప్రతిపాదన పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1 కోటి 50 లక్షల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయని,50 లక్షల రూపాయలతో ముదిరాజ్, 30 లక్షల రూపాయలతో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని,15 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్.నిధులతో మెరుగు సంఘ భవనం ఏర్పాటుకు ప్రతిపాదనలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజా ప్రయోజనార్ధం అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 250 బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని,అమృత్ పథకంలో భాగంగా 30 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పనులు 50 శాతం పూర్తయ్యాయని, పనులు వేగవంతం చేసి ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టి పనులు కొనసాగుతున్నాయని, చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ద్వారా వీటిని వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...చెన్నూర్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా 24 కోట్ల రూపాయల టి ఎఫ్ ఐ డి సి,4 కోట్ల రూపాయల డి ఎం ఎఫ్ టి,సి ఎస్ ఆర్ నిధులతోపాటు నగరాభివృద్ధి నిధులతో పనులు చేపట్టి చెన్నూర్ పట్టణాన్ని ఆధునికరించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, త్రాగునీటి సరఫరా కొరకు చర్యలు చేపడుతున్నామని, చెన్నూరు పట్టణంలో 31 బోర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని కూరగాయల వీధి వ్యాపారుల కొరకు సమీకృత కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు కొనసాగుతున్నాయని, ఆసుపత్రికి అవసరమైన ఫర్నిచర్, పరికరాల కొరకు ఆర్డర్ చేయడం జరిగిందని,1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో చెన్నూర్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. కోటపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఆశ్రమ పాఠశాల పనులు పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరికరాలతో రైతులకు సాగు సులభతరం

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 24 :** వ్యవసాయ సాగులో రైతులకు ఉపయోగకరమైన వ్యవసాయ పరికరాలతో సాగు సులభతరం అవుతుందని మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో జిల్లా వ్యవసాయ అధికారిని సురేఖ, మంచిర్యాల ఏ ఎం సి చైర్మన్ పయ్యావుల పద్మ ముని, ఆత్మ బి ఎఫ్ ఏ సి ఛైర్మన్ సింగటి మురళి, సహాయ వ్యవసాయ సంచాలకులు మంచిర్యాల డివిజన్ ఎం.కృష్ణ లతో కలిసి అర్హులైన రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల శాసన సభ్యులు మాట్లాడుతూ...2025-26 సంవత్సరానికి గాను సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజెషన్ లో భాగంగా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, రైతు రుణమాఫీ, రైతు భరోసా,రైతు బీమా పథకాలను అమలు చేయడంతో పాటు వరి ధాన్యం,పత్తి, మొక్కజొన్న పంటలను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో 35 లక్షల 31 వేల రూపాయల విలువైన 6 పవర్ టిల్లర్లు,6 రోటవేటర్లు, 52 పవర్ స్ప్రేయర్లు,16 బ్రష్ కట్టర్లను జిల్లాలోని దండేపల్లి, హాజీపూర్, లక్షెట్టిపేట మండలాలకు చెందిన 81 మంది అర్హులైన రైతులకు 16లక్షల 24 వేల రూపాయల రాయితీతో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు వేములవాడలో విస్తృత ఏర్పాట్లు.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలో రాబోయే మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాజన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాలలో అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ కు ఆయిల్ మార్పు పనులు చేపట్టి, నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఆలయం మరియు పరిసర ప్రాంతాలలో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు తగిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# నీటి సమస్య తీర్చిన మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :ఆందోల్-జోగిపేట, మున్సిపల్ పరిధిలోని 3వ, వార్డులో ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుకుంటున్న నీటి సమస్య తీర్చడానికి, మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు,ముందకు వచ్చారు, అక్కడి వార్డు ప్రజలు నీటి సమస్య ఎదుర్కుంటున్నాము అని అడగగానే శనివారం నాడు తన స్వంత డబ్బులతో వార్డు పరిధిలో రెండు బోర్లు వేయించాడు ,రెండు బోర్లలో మంచిగా నీళ్లు పడడంతో అప్పటికప్పుడు మోటార్లు బిగించి ,నీటి సమస్యకు పరిష్కారము చూపించారు, దీంతో గల్లి వాసుల ఆనందం వ్యక్తం చేశారు,గోపాల్ రావు చేస్తున్న ఇలాంటి సేవ కార్యక్రమాలకు ముగ్గదులు అయినా గల్లి వాసులు ఎల్లపుడు మీ వెన్నంటే ఉంటాం అని తెలిపారుఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు, మాట్లాడుతూ, కాలనీ వాసుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను మీకు ఏ సమస్య వచ్చినా నాకు ఒక్క ఫోన్ చేస్తే చాలు మీ కోసం అందుబాటులో ఉంటాను అని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు, మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు,వెంట సీనియర్ బీజేపీ నాయకులు అంబిలిగే రవిశంకర్,ఎర్రగోల్ల ఆంజనేయులు,నాగులపల్లి ముద్దుకృష్ణ, చాపల రవి,కొరివి మహేష్,మరియు కాలనీ యువకులు ఉన్నారు

# పట్లూర్ పరిసరాలు పారిశుద్ధం చేయిస్తున్న గ్రామ సర్పంచ్ పరుశురాం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో పరిసరాలు పారిశుధ్యం చేయిస్తున్న గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు, గ్రామంలో చెత్త చెదారం పిచ్చి మొక్కలు చెట్లు దుర్గంధపూ గుంతలుఅన్నివిధాలుగాపరిసరాలు పరిశుభ్రం చేస్తున్నట్టు తెలిపారు చెత్తా చదరం వల్ల పొల్యూషన్ ఎక్కువయి దుర్గంధపు వాసన వల్ల గ్రామాల్లో ప్రజలకు విష జ్వరాలు డెంగ్యూ మలేరియా ఇలాంటి ప్రాణాంతకమైనటువంటి జబ్బులు రావచ్చు అని ముందుగానే గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వీర్యంగా కొనసాగిస్తామని ప్రజల క్షేమమే మాకు రక్ష అని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు, గ్రామ ప్రజలకు అన్నలకు అక్కలకు మన ఇంట్లో ఉన్న చెత్త చెదారము తడి చెత్త పొడి చెత్త గ్రామంలో ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతగా మనం కూడా కృషి చేయాలని ప్రతి ఒక్కరు కూడా ట్రాక్టర్ ని వినియోగించుకోవాని మంచి స్వచ్ఛమైన గాలి వాతావరణం వల్ల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేసేందుకు అందరం కలిసి కృషి చేయాలని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశురాం, ఉప సర్పంచ్ అఖిల్ ,వార్డు మెంబర్లు నందు ప్రకాష్ ,గోవర్ధన్ ,గోపాల్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికలకు ముందు వేములవాడలో బిగ్ షాక్.
## కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ఎస్ మాజీ కౌన్సిలర్.
## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ముద్ర కోల వెంకటేశ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో 300 మంది తన అనుచరులతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విపాది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముద్రకోల వెంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన పార్టీ అవమానపరిచిందని అన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం శాయశక్తుల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్లోని, ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం నందు తేదీ,24,01,2026, శనివారం నాడు, భూనిళ సమేత, శ్రీ గోదా రంగనాథ స్వామి, వారి కల్యాణోత్సవంలో, తెలంగాణ రాష్ట్ర, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ముఖ్య అతిథిగా హాజరయ్యారు, సామాన్య భక్తులతో కలిసి, కళ్యాణోత్సవాన్ని తిలకించారు, అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజా కార్యక్రమాలను, మంత్రి దామోదర్ రాజనర్సింహ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మార్కె ఫైడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, చిట్టిబాబు, రామకృష్ణ, ప్రవీణ్, మున్నూరు కిషన్, ప్రదీప్ గౌడు, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరిగింది

## స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట యందు
## కళాశాల ప్రిన్సిపల్ డా,పి,రమేష్, సార్ ఆదేశానుసారం ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరిగింది

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** స్థానిక జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు, జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో (ఎన్ఎస్ఎస్ ) యూనిట్ పోగ్రామ్ అధ్యాపకులు, డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క విలువను వివరిస్తూ, విద్యార్థులను ఉద్దేశించి ఓటు హక్కు పొందినటువంటి యువత, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని, సూచిస్తూ,ఓటర్ల ప్రతిజ్ఞను, కళాశాలలోని, విద్యార్థిని, విద్యార్థులతో,పాటుగా అధ్యాపకులు మరియు అధ్యాపేకతర బృందం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల వృక్ష శాస్త్ర విభాగం, అధ్యాపకురాలు స్వర్ణలత, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొనడం జరిగింది..




# రిటర్నింగ్ అధికారులకు శిక్ష



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 24:**రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రిటర్నింగ్ అధికారులు మరియు అదనపు రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రిటర్నింగ్ అధికారుల విధులు బాధ్యతలు మరియు ఎన్నికల ప్రవర్తన నియమావళి విషయమై వివరంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ లో నామినేషన్ల స్వీకరించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు , నామినేషన్ల పరిశీలన, పోటీ చేయనున్న అభ్యర్థులకు కేటాయించే సింబల్ అలాట్మెంట్ , పోస్టల్ బ్యాలెట్స్ మరియు బ్యాలెట్ పేపర్ ఇచ్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు , పోలింగ్ కంటే ముందు పోలింగ్ సమయములో మరియు పోలింగ్ పూర్తయిన తర్వాత చేయవలసిన పనులు జాగ్రత్తల పైన సవివరంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులు చేయవలసిన ఖర్చుల వివరాలు, పోటీ చేయుచున్న అభ్యర్థులు చేసే ఖర్చుల కొరకు నిర్వహించే అకౌంట్ నిర్వహణ వివిధ అంశాలపై పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎన్నిక పూర్తి అయిన తదుపరిపరి కౌంటింగ్ ప్రక్రియ జరుగు విధానంపై కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి సాంబశివరావు, ట్రైనింగ్,మరియు మ్యాన్పవర్ మ్యానేజ్మెంట్ నోడల్ అధికారి,శ్రీమతి విజయ కుమారి మాస్టర్ ట్రైనర్స్ మురళీకృష్ణ వేణు కుమార్ వెంకటేష్, ఎన్నికలలో పాల్గొనబోవు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com